KR TV
మన క్రాంతి
ఇది వాస్తవ పత్రిక...

**నేటి మాట**

మనకున్న సమస్యలకు రెండు కారణాలు
ఒకటి మరచిపోవలసినవి
గుర్తుంచుకోవడం రెండు
గుర్తుంచుకోవలసినవి మరచిపోవడం



-స్వామి వివేకానంద

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి: 02 సంచిక 72 | శనివారం 28 ఫిబ్రవరి 2026 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు: 8 వెల: 3 రూ/-

# ఆఫ్ఘన్ తో ఓపెన్ వార్ డిక్లేర్ చేసిన పాక్

## అసలేం జరుగుతోంది?

న్యూస్ డెస్క్, 27 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్‌ల మధ్య దశాబ్దాలుగా కొనసాగుతున్న సరిహద్దు వివాదాలు ఇప్పుడు అత్యంత తీవ్రమైన స్థాయికి చేరుకున్నాయి. గత కొన్ని రోజులుగా ఇరు దేశాల మధ్య మాటల యుద్ధం కాస్తా, క్షేత్రస్థాయిలో ఫిరంగుల మోతగా మారింది. పాకిస్థాన్ ఏకంగా ఆఫ్ఘన్ మీద ఓపెన్ వార్ ప్రకటించడం ప్రపంచదేశాలను షాక్ కు గురి చేసింది. అయితే పాక్ ప్రభుత్వం ఆఫ్ఘనిస్థాన్‌పై 'ఓపెన్ వార్' ప్రకటించడం వెనుక దశాబ్దాల రాజకీయ, భద్రతా వైఫల్యాలు ఉన్నాయని తెలుస్తోంది. పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తున్వా (కేపీకే), బలూచిస్థాన్ ప్రాంతాల్లో 'తెహ్రీక్-ఏ-తాలిబన్ పాకిస్థాన్' (టీటీపీ) ఉగ్రవాదులు చేస్తున్న దాడులు పాక్ సైన్యాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఈ ఉగ్రవాదులకు ఆఫ్ఘనిస్థాన్‌లోని తాలిబన్ ప్రభుత్వం ఆశ్రయం ఇస్తోందని, వారి అండతోనే పాక్ భూభాగంలోకి చొరబడి దాడులకు పాల్పడుతున్నారని పాక్ గట్టిగా ఆరోపిస్తోంది. ఈ క్రమంలోనే పాక్ వైమానిక దళం (పిఏఎఫ్) ఇటీవల సరిహద్దు దాటి ఆఫ్ఘనిస్థాన్‌లోని ఖోస్ట్, కునార్ ప్రావిన్సులపై బాంబుల వర్షం కురిపించింది. ఈ దాడిలో తమ పౌరులు మరణించారని ఆగ్రహం వ్యక్తం చేసిన ఆఫ్ఘన్ తాలిబన్లు, వెంటనే తమ భారీ ఫిరంగులను సరిహద్దులకు తరలించి పాక్ పోస్టులపై ఎదురుదాడికి దిగారు.





**డురాండ్ లైన్ వివాదం**

ఈ యుద్ధానికి ప్రధాన కారణం కేవలం ఉగ్రవాదం మాత్రమే కాదు. బ్రిటిష్ కాలం నాటి 'డురాండ్ లైన్' సరిహద్దు కూడా. ఈ సరిహద్దును ఆఫ్ఘనిస్థాన్ ఎన్నడూ గుర్తించలేదు. పష్టూన్ తెగకు చెందిన ప్రజలు ఇరువైపులా ఉన్నందున, అక్కడ కంచె వేయడాన్ని తాలిబన్లు అడ్డుకుంటున్నారు. గతంలో తాలిబన్లను అధికారంలోకి తీసుకురావడానికి సహాయం చేసిన పాకిస్థాన్‌కే, ఇప్పుడు వారే బద్ధ శత్రువులుగా మారడం తలనొప్పిగా మారింది.


## కోల్‌కతాలో భూకంపం

రిక్టర్ స్కేలుపై 4.9 తీవ్రత

బంగ్లాదేశ్‌లో కేంద్రం

రోడ్లపైకి పరుగులు తీసిన ప్రజలు

ప్రాణ, ఆస్తి నష్టం లేదు





## ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులకు గుడ్ న్యూస్

కేంద్ర ఎన్నికల కమిషనర్ కీలక ప్రకటన

ఈవీఎం-వీవీప్యాట్ సరిపోల్చే అవకాశం

ఫలితాల తర్వాత కూడా వెసులుబాటు

7 రోజుల గడువు

పారదర్శకత పెంపుపై దృష్టి





## వీళ్లు మంత్రులు కాదు రియల్ ఎస్టేట్ బ్రోకర్లు

: మాజీ మంత్రి కేటీఆర్ ధ్వజం

- వెలుగుమట్లలో ఇళ్ల కూల్చివేత
- 650 ఇళ్లపై రెవెన్యూ చర్య
- ముందస్తు నోటీసులు లేవని బాధితుల ఆరోపణ
- సోషల్ మీడియాలో ప్రభుత్వంపై విమర్శలు
- సీఎం, మంత్రులపై ఘాటు వ్యాఖ్యలు





# కుమ్మెర ఘటనలో వీడని మిస్టరీ

## మాయమైన బాధిత కుటుంబం!



- ➩రాజకీయ పార్టీల ఆందోళనల ప్రభావం
- ➩కేసు విచారణలో పోలీసుల జాప్యం
- ➩నిందితుల అరెస్టు ఆలస్యం పై విమర్శలు
- ➩కుల వర్గ సమస్యలు మరియు వివాదం
- ➩అదృశ్యమైన బాధిత కుటుంబం
- ➩స్థానికులు, పార్టీలు న్యాయం కోసం డిమాండ్
- ➩బాధిత కుటుంబానికి రాజకీయ పార్టీల మద్దతు
- ➩కేసుపై ప్రజల ఉత్కంఠ మరియు నిరీక్షణ

మిగతాది 2 లో

**న్యూస్ డెస్క్, 27 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్):** నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర జాతరలో జరిగిన ఘర్షణ, పసిపాప మరణం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా పెను సంచలనం రేపుతోంది. దర్శనం టిక్కెట్ల వివాదంలో అగ్రవర్ణాల వారు జరిపిన దాడిలో రెండు నెలల చిన్నారి ప్రాణాలు కోల్పోవడం విషాదకరంగా మారింది. ఈ ఘటనపై బీఆర్ఎస్, బీజేపీ, సీపీఐ, సీపీఎం వంటి రాజకీయ పార్టీలు, ధర్మ సమాజ్ పార్టీ పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టాయి. బాధితురాలి కులం విషయంలో పోలీసులు చేసిన ప్రకటన ఈ వివాదానికి కొత్త మలుపునివ్వడంతో రాజకీయ వర్గాల్లో చర్చ మొదలైంది. నిందితుల అరెస్టులో పోలీసులు జాప్యం చేస్తున్నారన్న విమర్శల నడుమ ధర్నా స్థలం నుంచి బాధిత కుటుంబం మాయం కావడం కలకలం సృష్టించింది. కుటుంబ సభ్యులను ధర్మ సమాజ్ పార్టీ నాయకులు తీసుకెళ్లారని పోలీసులు చెబుతుండగా, అసలు నిజాలు దాయాలని చూస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. రోజుకో మలుపు తిరుగుతున్న ఈ కేసులో బాధ్యులకు శిక్ష పడుతుందా? లేక రాజకీయాల మధ్య ఈ ఘటన మరుగున పడుతుందా? అని ప్రజలు ఎదురుచూస్తున్నారు.

## అన్యాయంగా నన్ను జైల్లో పెట్టారు

- కోర్టు తీర్పుపై కవిత భావోద్వేగపూరిత వ్యాఖ్యలు
- సీబీఐ నమోదు చేసిన కేసు డిస్మిస్
- రాజకీయ కక్షతోనే కేసు పెట్టారని ఆరోపణ
- ఐదున్నర నెలలు జైలు జీవితం అనుభవించాను
- అండగా నిలిచిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు





## ఇన్‌స్టాగ్రామ్ కొత్త ఫీచర్

### టీనేజర్ ప్రాణాల రక్షణ లక్ష్యం

సూసైడ్ సెర్చ్‌కి తక్షణ అలర్ట్

తల్లిదండ్రులకు నోటిఫికేషన్

హెల్ప్‌లైన్‌కు దారి చూపింపు

పదేపదే సెర్చ్ అంటే అదనపు సమాచారం

ఇమెయిల్, ఎస్ఎంఎస్, వాట్సాప్





## గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ సర్కార్ ఆపసోపాలు

- కీలక వ్యాఖ్యలు చేసిన డిప్యూటీ సీఎం
- ఖజానాపై భారం గుర్తింపు
- హామీల అమలును కొనసాగించటంపై నిర్ధారణ
- ప్రతిపక్ష పార్టీలు కఠిన విమర్శలు
- గ్యారెంటీలు కొనసాగుతాయని సర్కార్ హామీ





## మలుపు తిరిగిన ఢిల్లీ లిక్కర్ స్కాం

23 మందికి క్లీన్ చీట్

సీబీఐ హైకోర్టును ఆశ్రయిస్తుంది

కేజ్రీవాల్, సిసోడియా పై కేసు సవాలు

ట్రయల్ కోర్టు సాక్ష్యాలను పరిగణనలో తీసుకోలేదని ఆరోపణ

న్యాయ పోరాటం మళ్లీ ప్రారంభం

ఆమ్ ఆద్మీ పార్టీకి ఎదురుదెబ్బ





## మల్లికార్జున ముత్యా (అప్పాజీ)పై పోక్సో కేసు

### కుటుంబీకుల ముందే మైనర్ బాలికతో వికృత చేష్టలు!

న్యూస్ డెస్క్, 27 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): మల్లికార్జున ముత్యా అలియాస్ అప్పాజీ.. ఈ పేరు సోషల్ మీడియాలో వినే ఉంటారు. అపార శక్తులు ఉన్నాయంటూ ఆ మధ్య తెలుగు రాష్ట్రాల్లో జోరుగా ప్రచారం సాగింది. చాలా మంది తెలుగు ప్రజలు ఆ యువకుడికి కలవడానికి బారులు తీరేవారు. ఆ మధ్య కొన్ని విమర్శలు రావడంతో కనుమరుగైపోయాడు. తాజాగా మరోసారి మల్లికార్జున ముత్యా వార్తల్లో నిలిచాడు. కర్ణాటకలోని యాద్గిర్‌లో స్వయంఘోషిత స్వామిగా పేరుపొందిన మల్లికార్జున ముత్యాపై పోక్సో కేసు నమోదవడం కలకలం రేపుతోంది. సోషల్ మీడియాలో వైరల్ అయిన ఓ వీడియో ఆధారంగా పోలీసులు ఈ చర్యలు తీసుకున్నారు. ఆ వీడియోలో అప్పాజీ ఓ మైనర్ బాలికతో అనుచితంగా ప్రవర్తించినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి.





ఈ ఘటన ఫిబ్రవరి 19న మహల్ రాజా గ్రామంలో చోటుచేసుకున్నట్లు సమాచారం. అక్కడే ఉన్న మల్లికార్జున ముత్యా సందర్భనార్థం మహారాష్ట్రలోని సోలాపూర్‌కు చెందిన ఒక కుటుంబం వచ్చింది. అదే సమయంలో మైనర్ బాలికను తన చెంతకు తీసుకున్నాడు అప్పాజీ.. బంధువుల సమక్షంలోనే ఆ బాలికకు ముద్దులు పెడుతూ వికృత చేష్టలు చేశాడు. దీనికి సంబంధించిన ఓ వీడియో బయటకు వచ్చింది. వెంటనే వైరల్ అయ్యింది. ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. విషయం తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కర్ణాటక రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సుమోటోగా తీసుకుంది.

## జేఎన్‌యూ స్టూడెంట్స్ నిరసన హింసాత్మకం

### 14 మంది అరెస్ట్.. భారీగా బలగాల మోహరింపు

న్యూస్ డెస్క్, 27 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): ఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ (జేఎన్‌యూ)కి చెందిన స్టూడెంట్ యూనియన్ (జేఎన్‌యూఎస్‌యూ) విద్యార్థులు చేపట్టిన ర్యాలీ హింసాత్మకంగా మారింది. గురువారం సాయంత్రం చేపట్టిన నిరసన ర్యాలీ హింసాత్మకంగా మారడంతో పోలీసులు విద్యార్థి నేతలను అరెస్టు చేశారు. జేఎన్‌యూఎస్‌యూకు చెందిన 14 మంది అగ్రనేతలు సహా మొత్తం 51 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.





జేఎన్‌యూఎస్‌యూ ప్రెసిడెంట్ అదితి మిశ్రా, మాజీ ప్రెసిడెంట్ నితీష్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ గోపికా బాబు, జాయింట్ సెక్రెటరీ డానిష్ అలీసహా ఇతర నేతలను అరెస్టు చేసినట్లు ఢిల్లీ పోలీసులు తెలిపారు. నిందితులపై వసంత్ కుంజ్ నార్త్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. యూజీసీ నిబంధనల అమలుపై ఒక పాడ్‌కాస్ట్‌లో ఇటీవల జేఎన్‌యూ వీసీ చేసిన వ్యాఖ్యలు, జేఎన్‌యూఎస్‌యూ నేతలపై నిషేధం, రోహిత్ చట్టం అమలు వంటి వాటిని నిరసిస్తూ జేఎన్‌యూఎస్‌యూ నేతలు గురువారం సాయంత్రం లాంగ్ మార్చ్‌కు పిలుపునిచ్చారు.

# రూ.40 వేల కోట్ల బ్యాంక్ మోసం..
## అనిల్ అంబానీకి మరోసారి ఈడి నోటీసులు

న్యూస్ డెస్క్, 27 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): రిలయన్స్ గ్రూప్ చైర్మన్ అనిల్ అంబానీ చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. రూ.40 వేల కోట్ల భారీ మనీ లాండరింగ, బ్యాంక్ లోన్ మోసం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ విచారణను వేగవంతం చేసింది. ఇందులో భాగంగా అనిల్ అంబానీకి వరుసగా రెండో రోజు శుక్రవారం కూడా చారణకు హాజరుకావాలని నోటీసులు జారీ చేసింది. కాగా, నిన్న ఢిల్లీలోని ఈడీ ప్రధాన కార్యాలయంలో అధికారులు అనిల్ అంబానీని సుమారు 9 గంటల పాటు ప్రశ్నించారు. ఈ సందర్భంగా రిలయన్స్ కమ్యూనికేషన్స్ నిధుల మళ్లింపుపై ఆయన స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేశారు. విచారణకు ఒకరోజు ముందే, ముంబైలోని పాలి హిల్స్‌లో ఉన్న రూ.3,716 కోట్ల విలువైన అంబానీ విలాసవంతమైన నివాసం 'అబోద్'ను ఈడీ జప్తు చేసింది. అయితే, ఆర్ కామ్ ద్వారా వివిధ బ్యాంకుల నుంచి పొందిన సుమారు రూ.40 వేల కోట్ల రుణాలను షెల్ కంపెనీలు, విదేశీ అనుబంధ సంస్థలకు మళ్లించారనేది అనిల్ అంబానీపై ప్రధాన ఆరోపణగా ఉంది.

ఇదే సమయంలో బ్యాంక్ ఆఫ్ బరోడాను రూ. 2,220 కోట్లకు పైగా మోసం చేశారనే ఆరోపణపై సీబీఐ కూడా అనిల్ అంబానీపై తాజా ఎఫ్‌ఐఆర్ నమోదు చేసి, ఆయన కార్యాలయాల్లో సోదాలు నిర్వహించింది.

# జేఎన్‌యూ స్టూడెంట్స్ నిరసన హింసాత్మకం
## 14 మంది అరెస్ట్.. భారీగా బలగాల మోహరింపు


న్యూస్ డెస్క్, 27 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): ఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ (జేఎన్‌యూ)కి చెందిన స్టూడెంట్ యూనియన్ (జేఎన్‌యూఎస్‌యూ) విద్యార్థులు చేపట్టిన ర్యాలీ హింసాత్మకంగా మారింది. గురువారం సాయంత్రం చేపట్టిన నిరసన ర్యాలీ హింసాత్మకంగా మారడంతో పోలీసులు విద్యార్థి నేతలను అరెస్టు చేశారు. జేఎన్‌యూఎస్‌యూకు చెందిన 14 మంది అగ్రనేతలు సహా మొత్తం 51 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

జేఎన్‌యూఎస్‌యూ ప్రెసిడెంట్ అదితి మిశ్రా, మాజీ ప్రెసిడెంట్ నితీష్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ గోపికా బాబు, జాయింట్ సెక్రెటరీ దానిష్ అలీసహా ఇతర నేతలను అరెస్టు చేసినట్లు ఢిల్లీ పోలీసులు తెలిపారు. నిందితులపై వసంత్ కుంజ్ నార్త్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. యూజీసీ నిబంధనల అమలుపై ఒక పాడ్‌కాస్ట్‌లో ఇటీవల జేఎన్‌యూ వీసీ చేసిన వ్యాఖ్యలు, జేఎన్‌యూఎస్‌యూ నేతలపై నిషేధం, రోహిత్ చట్టం అమలు వంటి వాటిని నిరసిస్తూ జేఎన్‌యూఎస్‌యూ నేతలు గురువారం సాయంత్రం లాంగ్ మార్చ్‌కు పిలుపునిచ్చారు. యూనివర్సిటీ క్యాంపస్ నుంచి విద్యాశాఖ కార్యాలయం వరకు ఈ ర్యాలీ జరగాల్సి ఉంది. ఈ ర్యాలీకి యూనివర్సిటీ యాజమాన్యం ఒప్పుకోలేదు. క్యాంపస్ బయట ఆందోళన చేసుకోవాలని సూచించింది. అయినప్పటికీ వినకుండా దాదాపు 500 మంది విద్యార్థులు ర్యాలీకి సిద్ధమయ్యారు. నినాదాలు చేస్తూ, మెయిన్ గేటు నుంచి విద్యాశాఖ కార్యాలయం వరకు వెళ్లేందుకు ప్రయత్నించారు. దీనిపై యూనివర్సిటీ సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు.

వారు బారికేడ్లు అడ్డుపెట్టి ర్యాలీని అడ్డుకోవాలని చూశారు. దీంతో విద్యార్థుల్ని పోలీసులు, భద్రతా బలగాలు అడ్డుకోవాలని చూశాయి. ఈ క్రమంలో పోలీసులపైకి విద్యార్థులు రాళ్లు రువ్వారు. కర్రలతో దాడి చేశారు. ఇది అటు పోలీసులు, భద్రతా బలగాలకు.. ఇటు విద్యార్థులకు మధ్య ఘర్షణగా మారింది. ఈ దాడుల్లో కొందరు పోలీసులపై దాడి చేయగా, వారు గాయపడ్డారు. చివరకు కొందరు విద్యార్థి నేతల్ని అరెస్టు చేశారు. ఆందోళనకారులపై లాఠీఛార్జి చేసి, వారిని నియంత్రించారు. మళ్లీ హింసాత్మక ఘటనలు జరగకుండా అదనపు బలగాల్ని మోహరించారు.

# కుమ్మెర ఘటనలో వీడని మిస్టరీ..
# మాయమైన బాధిత కుటుంబం!

మొదటి పేజీ తరువాయి



వివాదం చుట్టూ రాజకీయ రంగు...

ఈ ఘటన వెలుగులోకి రాగానే రాజకీయ పార్టీలు రంగప్రవేశం చేశాయి. బాధిత కుటుంబానికి అండగా బీఆర్ఎస్, బీజేపీ, సీపీఐ, సీపీఎం వంటి ప్రధాన పార్టీలతో పాటు ధర్మ సమాజ్ పార్టీ నాయకులు నిలిచారు. పసిపాప మరణానికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ వారు రిలే దీక్షలు చేపట్టారు. ప్రభుత్వం, అధికార పార్టీ నేతలు కూడా న్యాయం చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి మాత్రం ఉద్రిక్తంగానే ఉంది. బాధ్యులపై కేసులు నమోదు చేయడంలో పోలీసులు జాప్యం చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

కుల ప్రస్తావన.. పోలీసుల దర్యాప్తు..

బాధిత మహిళ ఎస్సీ సామాజిక వర్గానికి చెందినదని భావించి అనేక సంఘాలు మద్దతుగా నిలిచాయి. అయితే, విచారణలో భాగంగా సదరు మహిళ ఎస్సీ కాదని, బీసీ–ఏ వర్గానికి చెందినదని పోలీసులు ప్రకటించడం కొత్త వివాదానికి దారితీసింది. కులం ఏదైనప్పటికీ జరిగిన దారుణానికి న్యాయం జరగాలని ప్రజలు కోరుతున్నారు. మరోవైపు, ఈ నెల 18న ఘటన జరిగితే నిందితులను రిమాండ్‌కు పంపడంలో ఆలస్యం చేయడం పోలీసుల తీరుపై అనుమానాలను పెంచుతోంది. కేసును తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

అదృశ్యమైన కుటుంబం.. కొనసాగుతున్న ఉత్కంఠ..

గురువారం ఉదయం ఆందోళన చేస్తున్న టెంటు ఒక్కసారిగా ఖాళీ కావడంతోపాటు బాధిత కుటుంబ సభ్యులు కనిపించకపోవడం కలకలం రేపింది. ధర్మ సమాజ్ పార్టీకి చెందిన ఇద్దరు నాయకుల సూచన మేరకు వారు హైదరాబాద్‌కు తరలి వెళ్లారని పోలీసులు చెబుతున్నారు. బాధితులు అకస్మాత్తుగా మాయం కావడం వెనుక ఉన్న అసలు కారణాలేమిటో ఎవరికీ అంతుచిక్కడం లేదు. ఈ ఘటనకు సంబంధించిన నిజానిజాలను నిష్పక్షపాతంగా బయటకు తీసి, బాధిత కుటుంబానికి ప్రభుత్వం త్వరితగతిన న్యాయం చేయాలని స్థానికులు, రాజకీయ పార్టీల నేతలు డిమాండ్ చేస్తున్నారు.

## విజయ్‌కి బిగ్ షాక్.. విడాకులు కోరిన భార్య సంగీత



న్యూస్ డెస్క్, 27 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల వేళ టీవీకే పార్టీ అధినేత దళపతి విజయ్ కి బిగ్ షాక్ తగిలింది. ఆయన భార్య సంగీత సంచలన నిర్ణయం తీసుకున్నారు. భర్త విజయ్ నుంచి విడాకులు కోరుతూ చెంగల్‌పట్టు జిల్లా కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. విచారణకు స్వీకరించిన కోర్టు.. ఏప్రిల్ 20వ తేదీన విచారణకు హాజరు కావాలని విజయ్‌కి నోటీసులు జారీ చేసింది. గతేడాది నుంచి వీళ్లిద్దరూ విడాకులు తీసుకుంటారని రూమర్స్ వచ్చాయి. 1999లో విజయ్–సంగీత వివాహం జరిగింది. వీరికి ఓ కుమారుడు, కుమార్తె ఉన్నారు. పెళ్లైన 26ఏళ్ల తర్వాత విడాకులు కోరడం చర్చనీయాంశమవుతోంది.

కాగా, ఇటీవల విజయ్ – నటి త్రిష మధ్య ఎఫైర్ ఉందంటూ ఇటీవల రూమర్స్ వినిపించిన విషయం తెలిసిందే. ఏకంగా తమిళనాడు బీజేపీ అధ్యక్షుడే ఈ కామెంట్స్ చేయడం దేశ వ్యాప్తంగా దుమారం రేగింది. దీనిపై త్రిష స్పందించి సీరియస్ కావడంతో ఆయన సారీ చెప్పారు. అయితే.. విజయ్ భార్య విడాకుల పిటిషన్ దాఖలు చేయడానికి.. విజయ్ వివాహేతర సంబంధమే కారణమని రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది. దీనిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# బొత్స సత్యనారాయణకు బ్రెయిన్ స్ట్రోక్..
## సిటీ న్యూరో ఆస్పత్రిలో కొనసాగుతోన్న చికిత్స

న్యూస్ డెస్క్, 27 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): వైసీపీ ముఖ్య నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణకు గురువారం అర్ధరాత్రి దాటాక బ్రెయిన్ స్ట్రోక్ వచ్చింది. ఈ మేరకు ఆయనను కుటుంబ సభ్యులు హుటాహుటిన హైదరాబాద్‌లోని సిటీ న్యూరో ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడ ఐసీయూలో నిపుణులైన న్యూరో సర్జన్లు, వైద్య బృందం ఆయనకు అత్యవసర చికిత్సను అందించారు. మెదడులో రక్త ప్రసరణ, ఇతర పారామీటర్లను ఎప్పటికప్పుడు నిశితంగా పరిశీలిస్తున్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని, చికిత్సకు ఆయన శరీరం స్పందిస్తోందని ఎలాంటి ప్రాణాపాయం లేదని వైద్యులు వెల్లడించారు. ప్రస్తుతం బొత్స ఐసీయూలో వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు. బొత్స సత్యనారాయణ అస్వస్థతకు గురయ్యారన్న వార్త తెలియగానే వైసీపీ శ్రేణులు, అభిమానులు ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నారు.

## కోల్‌కతాలో భూకంపం రిక్టర్ స్కేలుపై 4.9 తీవ్రత

న్యూస్ డెస్క్, 27 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలో ఇవాళ మధ్యాహ్నం భూకంపం సంభవించింది. కోల్‌కతాతో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో బలమైన భూప్రకంపనలు చోటుచేసుకోవడంతో జనం భయాందోళనలకు గురయ్యారు. ఒక్కసారిగా భూమి కంపించడంతో ఇళ్లలో ఉన్న వారు, కార్యాలయాల్లో పనిచేసే సిబ్బంది రోడ్ల మీదకు పరుగులు తీశారు. భూకంపం తీవ్రత రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 4.9గా నమోదైంది. ఈ భూకంప కేంద్రం పొరుగు దేశమైన బంగ్లాదేశ్‌లో ఉన్నట్లుగా ప్రాథమికం తెలుస్తోంది. కోల్‌కతాతో పాటు పశ్చిమ బెంగాల్‌లోని సరిహద్దు జిల్లాల్లో కూడా భూమి కంపించినట్లుగా నివేదికలు అందుతున్నాయి. తాజా సమాచారం ప్రకారం ఎక్కడా ప్రాణ నష్టం లేదా భారీ ఆస్తి నష్టం ప్రకటన వెలువడలేదు. అధికారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు.

# రాష్ట్రంలోని జర్నలిస్టులకు బిగ్ అలర్ట్..
## మరోసారి అక్రిడిటేషన్ కార్డుల గడువు పొడిగింపు

న్యూస్ డెస్క్, 27 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల గడువును మరో 2 నెలల పాటు పొడిగిస్తూ శుక్రవారం సమాచార, పౌర సంబంధాల శాఖ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. వాస్తవానికి జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల గడువు ఈనెల 28న ముగియాల్సి ఉంది. అయితే, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీల (డిఎంఏసీ) ఏర్పాటు ప్రక్రియ ఇంకా పెండింగ్‌లో ఉండటం, అలాగే ఎస్ఎంఏసీ / డిఎంఏసీ సమావేశాల నిర్వహణకు మరింత సమయం పట్టే అవకాశం ఉండటంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. వర్కింగ్ జర్నలిస్టులకు ఎటువంటి ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో ప్రస్తుత కార్డుల గడువును మార్చి 1, 2026 నుంచి ఏప్రిల్ 30, 2026 వరకు అంటే 2 నెలల పాటు పొడిగించారు. ఈ మేరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, డిఎంఏసీ చైర్మన్లకు సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక లేఖ రాశారు. అందులో ప్రస్తుతం ఉన్న జిల్లా జర్నలిస్టు అక్రిడిటేషన్ కార్డుల గడువును ఏప్రిల్ నెలాఖరు వరకు అమలులో ఉండేలా చూడాలని ఆమె కోరారు.


## ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులకు గుడ్ న్యూస్

న్యూస్ డెస్క్, 27 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను పెంచే దిశగా కేంద్ర ఎన్నికల సంఘం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఈవీఎం ఓట్లకు, వీవీప్యాట్ స్లిప్పులకు మధ్య ఉన్న సందేహాలను నివృత్తి చేసుకునేందుకు అభ్యర్థులకు మరో అవకాశం కల్పించింది. దీనిపై కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ స్పష్టతనిచ్చారు. సాధారణంగా ఫలితాల వెల్లడితో ప్రక్రియ ముగిసిందని భావిస్తారు. కానీ, తాజా నిబంధనల ప్రకారం కౌంటింగ్ పూర్తయిన తర్వాత కూడా అభ్యర్థులు ఈవీఎం–వీవీప్యాట్ స్లిప్పులను సరిపోల్చాలని కోరే అవకాశాన్ని కల్పించబోతున్నారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన 7 రోజుల వరకు ఈ అవకాశం అందుబాటులో ఉంటుందని సీఈసీ తెలిపారు. ఒకవేళ అభ్యర్థులు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలనుకునే అభ్యర్థులు ఎన్నికల సంఘం నిర్దేశించిన కొంత ఫీజును చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఓట్ల లెక్కింపులో ఏవైనా తేడాలు ఉన్నాయని భావించే అభ్యర్థులకు ఇది ఒక గొప్ప అవకాశమని ఎన్నికల సంఘం పేర్కొంది.

# అన్యాయంగా నన్ను జైల్లో పెట్టారు

న్యూస్ డెస్క్, 27 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): లిక్కర్ స్కామ్ కేసులో ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు తెలంగాణ జాగృతి చీఫ్, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కు క్లీన్‌చిట్ ఇస్తూ సీబీఐ నమోదు చేసిన కేసును డిస్మిస్ చేసింది. ఈ క్రమంలోనే కోర్టు తీర్పుపై కవిత తొలిసారి స్పందించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. రాజకీయ దురుద్దేశంతోనే ఆ కేసును పెట్టారని ఆరోపించారు. కేసు నుంచి తాను కడిగిన ముత్యంలా బయటకు వచ్చానని పేర్కొన్నారు. ఈ విషయంలో తనకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ఆమె ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. మొదటి నుంచి తాను రాజకీయ కక్షతోనే ఈ కేసు పెట్టారని చెప్పానని.. ఆ విషయం తాజాగా కోర్టు తీర్పుతో స్పష్టమైందని అన్నారు. అన్యాయంగా తనను ఐదున్నర నెలల పాటు జైలులో పెట్టి కుటుంబానికి దూరం చేశారంటూ భావోద్వేగానికి లోనయ్యారు. లిక్కర్ కేసు పొలిటికల్ కోణంలో పెట్టిందని అనాడే.. కేసీఆర్ కూడా చెప్పారని గుర్తు చేశారు. తనపైపై ఇన్నాళ్లు దుష్ప్రచారం చేసిన వాళ్లు ఇప్పుడేం సమాధానం చెబుతారంటూ కవిత ఆగ్రహంతో ప్రశ్నించారు.

# ఇన్‌స్టాగ్రామ్ కొత్త ఫీచర్
# టీనేజర్ ప్రాణాల రక్షణ లక్ష్యం




న్యూస్ డెస్క్, 27 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): ఇన్‌స్టాగ్రామ్ టీనేజర్‌ల ప్రాణాలు కాపాడేందుకు సరికొత్త ఫీచర్ తీసుకువచ్చింది. టీనేజర్‌లు ఎవరైనా ఆత్మహత్య గురించి లేదా స్వీయహాని లాంటి పదాలను పదే పదే వెతికితే వెంటనే తల్లిదండ్రులకు అలర్ట్ మెసేజ్ వెళుతుంది. ఇన్‌స్టా మాతృ సంస్థ మెటా ప్రకారం.. ఇన్ స్టాలో ఎవరైనా సూసైడ్ సంబంధిత సమాచారం వెతికినట్లయితే వెంటనే సంబంధిత సమాచారం రాకుండా బ్లాక్ చేస్తుందని తెలిపింది. అంతే కాకుండా సెర్చ్ చేసినవారికి తక్షణసాయం కోసం హెల్ప్ లైన్‌కు మళ్లిస్తుందని పేర్కొంది.

అయినప్పటికీ పదేపదే సెర్చ్ చేస్తే వినియోగదారుడికి మరింత సహాయం అవసరం అని నేరుగా తల్లిదండ్రులకు సమాచారం అందిస్తుందని తెలిపింది. ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్‌కు లింక్ చేసిన ఈమెయిల్, కాంటాక్ట్ వివరాలు బట్టి ఈమెయిల్, టెక్స్ట్ మెసేజ్ లేదా వాట్సాప్ ద్వారా వార్నింగ్ మెసేజ్ పంపబడతాయని మెటా పేర్కొంది. అంతే కాకుండా తల్లి దండ్రులకు యాప్ లో సైతం నోటిఫికేషన్ వెళుతుందని తెలిపింది. ఈ ఫీచర్ వల్ల తల్లిదండ్రులు తమ పిల్లలతో మాట్లాడి సమస్య పరిష్కరించడానికి, వారిని హాని చేసుకోకుండా కాపాడటానికి ఉపయోగపడుతుందని పేర్కొంది. ఇక ఈ ఫీచర్ మొదట యూఎస్, యూకే, ఆస్ట్రేలియాలో అందుబాటులోకి వస్తుందని తెలిపింది.

# ఆఫ్ఘన్ తో ఓపెన్ వార్ డిక్లేర్ చేసిన పాక్..
# అసలేం జరుగుతోంది?

మొదటి పేజీ తరువాయి

మరోవైపు, పాక్‌లో చైనా నిర్మిస్తున్న సీపీఈసీ ప్రాజెక్టులపై కూడా ఆఫ్ఘన్ దాడులు జరుపుతుండటంతో, చైనా నుండి తీవ్రమైన ఒత్తిడి వస్తోంది. ఈ నేపథ్యంలోనే పాక్ ఆర్మీ చీఫ్, ప్రభుత్వం కలిసి ఆఫ్ఘనిస్థాన్‌పై కఠినంగా వ్యవహరించాలని, అవసరమైతే పూర్తిస్థాయి యుద్ధానికి వెనకాడబోమని హెచ్చరికలు జారీ చేశారు.

దక్షిణాసియా దేశాల్లో అస్థిరత

ఈ 'ఓపెన్ వార్' వల్ల దక్షిణ ఆసియా మొత్తం అస్థిరతకు లోనయ్యే అవకాశం ఉంది. అటు ఇరాన్‌తో కూడా పాకిస్థాన్‌కు సరిహద్దు గొడవలు ఉండటంతో, పాక్ ఇప్పుడు రెండు వైపులా యుద్ధాన్ని ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒకవేళ యుద్ధం ముదిరితే, ఆఫ్ఘనిస్థాన్ నుండి పెద్ద ఎత్తున శరణార్థులు పొరుగు దేశాలకు వలస వచ్చే ప్రమాదం ఉంది. భారతదేశం ఈ పరిణామాలను అత్యంత జాగ్రత్తగా గమనిస్తోంది. పాకిస్థాన్ తన గడ్డపై ఉగ్రవాదాన్ని పెంచి పోషించి, ఇప్పుడు అదే ఉగ్రవాదం వల్ల నానా ఇబ్బందులు ఎదుర్కోవడం అనేది "తాము తీసుకున్న గోతిలో తామే పడటం" అనే సామెతను గుర్తు చేస్తోందని రక్షణ రంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అయితే ఆర్థికంగా దివాళా తీసే స్థితిలో ఉన్న పాకిస్థాన్, ఇలాంటి యుద్ధాన్ని భరించగలదా అనేది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న.

# మల్లికార్జున ముత్యా (అప్పాజీ)పై పోక్సో కేసు..
## కుటుంబీకుల ముందే మైనర్ బాలికతో వికృత చేష్టలు!

మొదటి పేజీ తరువాయి

కమిషన్ ఛైర్మన్ శశిధర్ కోసాంబే ఆదేశాల మేరకు అధికారులను వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం యాద్గిర్ జిల్లాలో ఉన్న గోగి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. శహాపూర్ తాలూకా చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ అధికారి ఫిర్యాదు మేరకు పోలీసులు పోక్సో, భారతీయ న్యాయ సంహిత లోని సంబంధిత సెక్షన్ల కింద కేసు బుక్ చేశారు. ఘటన తర్వాత మల్లికార్జున ముత్యా రాత్రివేళ మఠం విడిచి తెలంగాణకు వెళ్లినట్లు సమాచారం. విచారణకు హాజరు కావాలని నోటీసులు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు. హాజరు కాకపోతే ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి అరెస్ట్ చేసే అవకాశముందని పేర్కొన్నారు. ప్రస్తుతం దర్యాప్తు కొనసాగుతోంది. ఈ ఘటనపై దర్యాప్తు సాగుతోంది. కాగా.. మల్లికార్జున ముత్యా వయసు సుమారు 26–27 సంవత్సరాలుగా అంచనా. గత నాలుగేళ్లుగా సోషల్ మీడియాలో అప్పాజీ పేరుతో యాక్టివ్‌గా ఉన్నాడు. ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్, ఫేస్‌బుక్ వేదికలపై ఈ యువకుడి వీడియోలు విస్తృతంగా వైరల్ అయ్యాయి. భక్తులు "అప్పాజీ"గా పిలుస్తుంటారు. ఉత్తర కర్ణాటకతో పాటు పరిసర ప్రాంతాల్లో కొందరు అప్పాజీని 'నడిచే దేవుడు'గా భావిస్తూ ఆరాధిస్తున్నారు.

## గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ సర్కార్ ఆపసోపాలు

న్యూస్ డెస్క్, 27 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): ఐదు గ్యారెంటీల పేరిట అలవిగాని హామీలనిచ్చి కర్ణాటకలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. హామీలను అమలు చేయడానికి ఆపసోపాలు పడుతున్నది. ఐదు గ్యారెంటీల అమలు కష్టతరంగా మారిందంటూ సీఎం సిద్ధరామయ్య మొదలు మంత్రుల వరకూ వీలు దొరికినప్పుడల్లా మీడియా ముందు మొర పెట్టుకోవడం నిత్యకృత్యమైంది. ఇప్పుడు ఆ జాబితాలోకి రాష్ట్ర డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ కూడా చేరిపోయారు. 'ఐదు గ్యారెంటీల అమలు రాష్ట్ర ఖజానాపై పెను భారం మోపుతున్నది' అంటూ గురువారం ఆయన ఓ కార్యక్రమంలో పేర్కొన్నారు. అయినప్పటికీ, ఎంత కష్టమొచ్చినా.. హామీల అమలును కొనసాగిస్తామన్నారు. ఇదే సమయంలో ఆయన మాట్లాడుతూ.. మరణించిన వారికి కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. వాటిని నిలిపివేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. దీంతో డీకే వ్యాఖ్యలపై ప్రతిపక్ష నేతలు మండిపడ్డారు.

గ్యారెంటీలను ఎత్తివేయడానికి లేదా లబ్ధిదారుల్లో కోత విధించడానికి డీకే శివకుమార్ ఖజానాపై భారమవుతున్నదంటూ సాకులు చెప్తున్నారని ప్రతిపక్ష బీజేపీ, జేడీఎస్ నేతలు విరుచుకుపడ్డారు. గ్యారెంటీల నెపంతో రాష్ట్రంలో ఒక్క అభివృద్ధి ప్రాజెక్టును కూడా సర్కారు చేపట్టలేదని మండిపడ్డారు. సర్వత్రా విమర్శలు పెరుగుతుండటంతో సీఎం సిద్ధరామయ్య సహా మంత్రులు స్పందించారు. డీకే వ్యాఖ్యలను సమర్థిస్తూ.. ఖజానాపై భారం పడుతున్న మాట వాస్తవమైనప్పటికీ, గ్యారెంటీలను కొనసాగిస్తామని హామీనిచ్చారు.

# వీళ్లు మంత్రులు కాదు.. రియల్ ఎస్టేట్ బ్రోకర్లు
## : మాజీ మంత్రి కేటీఆర్ ధ్వజం

న్యూస్ డెస్క్, 27 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): ఖమ్మం నగర శివారులోని వెలుగుమట్ల భూదాన్ భూముల్లో నిర్మించుకున్న సుమారు 650 ఇళ్లను రెవెన్యూ అధికారులు భారీ పోలీసు బందోబస్తు మధ్య కూల్చివేశారు. అయితే, తమకు ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా, కనీసం ఇంట్లోని సామాన్లు సర్దుకోవడానికి కూడా సమయం ఇవ్వకుండా జేసీబీలతో తమ ఇళ్లను నేలమట్టం చేశారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఈ క్రమంలోనే వెలుగుమట్ల భూదాన్ భూముల్లోని కూల్చివేతలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరిశీలించి బాధితులకు ధైర్యం చెప్పారు. అనంతరం ఆయన ప్రభుత్వాన్ని విమర్శిస్తూ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ (ట్విట్టర్) వేదికగా ట్వీట్ చేశారు. "గాంధీ కుటుంబానికి రూ. వెయ్యి కోట్లు పంపుతానని రేవంత్ రెడ్డి ప్రామిస్ చేశారు. అందుకే పేదల ఇళ్లు కూల్చి, భూములు అమ్మి డబ్బులు సిద్ధం చేయాలని చూస్తున్నారు" అంటూ ఫైర్ అయ్యారు.

పేదల ఇళ్లు కూలగొడుతూ హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి తన రెండో ప్యాలెస్ కట్టుకుంటున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తన కోట ప్రహరీ గోడ కట్టడానికే కేవలం రూ.9 కోట్లు ఖర్చు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. 'భట్టి గారు మూడో ఇల్లు కట్టుకుంటున్నారు, పొంగులేటి పదో కంపెనీ పెట్టి కమీషన్లు వెనకేసుకుంటున్నారు.. కానీ, నిరుపేదల జీవితాలను మాత్రం రోడ్డున పడేశారు' అని మండిపడ్డారు. ఇది ప్రభుత్వం కాదు, రియల్ ఎస్టేట్ కంపెనీ అని.. వీళ్లు మంత్రులు కాదు, రియల్ ఎస్టేట్ బ్రోకర్లు అంటూ కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు.

# మలుపు తిరిగిన ఢిల్లీ లిక్కర్ స్కాం..
# 23 మందికి క్లీన్ చీట్

న్యూస్ డెస్క్, 27 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో 23 మందికి ట్రయల్ కోర్టు క్లీన్ చిట్ ఇచ్చిన కొద్ది గంటల్లోనే కీలక మలుపు తిరిగింది. ట్రయల్ కోర్టు నిర్ణయం పై సీబీఐ హైకోర్టును ఆశ్రయించింది. ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్, మాజీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియా సహా 23 మందికి క్లీన్ చిట్ ఇవ్వడంతో పాటు నిర్దోషులుగా తేల్చడాన్ని సవాల్ చేస్తూ.. సీబీఐ హైకోర్టులో పిటిషన్ వేసింది. దీంతో ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో న్యాయ పోరాటం మళ్లీ ప్రారంభం అయింది. ట్రయల్ కోర్టు ఇచ్చిన 'క్లీన్ చీట్' ఉత్తర్వులను రద్దు చేయాలని కోరుతూ సీబీఐ అప్పీల్ దాఖలు చేసింది. కేసు దర్యాప్తులో లభించిన కీలక సాక్ష్యాలను ట్రయల్ కోర్టు పరిగణనలోకి తీసుకోలేదని, నిందితులను విడిచిపెట్టడం వల్ల దర్యాప్తు సంస్థ నైతిక స్థైర్యం దెబ్బతింటుందని సీబీఐ తన పిటిషన్‌లో పేర్కొంది.

ఈ పరిణామం ఢిల్లీ రాజకీయాల్లో ఒక్కసారిగా వేడిని పెంచింది. ఉదయం కోర్టు తీర్పుతో ఆమ్ ఆద్మీ పార్టీ కార్యకర్తలు సంబరాలు చేసుకుంటున్న తరుణంలో, సీబీఐ హైకోర్టుకు వెళ్లడం ఆ పార్టీకి ఎదురుదెబ్బగా మారింది. ఈ అప్పీల్‌పై ఢిల్లీ హైకోర్టు ఇచ్చే తీర్పు కేజ్రీవాల్ రాజకీయ భవిష్యత్తుకు అత్యంత కీలకం కానుంది. ఒకవేళ హైకోర్టు ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించి, స్టే విధిస్తే కేజ్రీవాల్ సహా ఇతర నేతలకు వచ్చిన ఉపశమనం తాత్కాలికమే అవుతుంది. ఈ పరిణామంతో ఈ కేసుపై న్యాయ పోరాటం మళ్ళీ మొదటికి చేరినట్లయింది.

# కడిగిన ముత్యమై మెరుస్తున్నది

## అన్యాయం ఓడింది , న్యాయం గెలిచింది




కల్వకుంట్ల కవిత గారిపై అక్రమంగా లిక్కర్ కేస్ పెట్టీ అవమానాలకు , అవహేళనలకు గురి చేసింది బీజేపీ ప్రభుత్వం...లేనిపోని నిందారోపణలు చేసి కవిత గారికి ఉన్న ఇమేజ్ ను డ్యామేజ్ చేసినప్పటికీ నేనేం తప్పు చెయ్యలేదు కడిగిన ముత్యమై బయటకు వస్తా అని శపథం చేసింది మొండి ఘటికురాలు... అంతటితో ఆగకుండా ఆమెకున్న గుండె ధైర్యంతో బిజెపి ప్రభుత్వానికి చుక్కలు చూపించింది..

ఈ రోజు ఢిల్లీ లిక్కర్ కేసులో కవితకు క్లీన్ చీట్ ఇచ్చిన రౌస్ అవెన్యూ కోర్టు ..కవితపై సిబిఐ నమోదు చేసిన అభియోగాలన్నిటిని కొట్టివేసింది కోర్టు ...ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసిన సిబిఐ ప్రత్యేక కోర్టు జడ్జి జితేందర్ సింగ్ కవితతో పాటు ఈ కేసులో ఉన్న 23 మంది నిందితులు తప్పు చేశారని సాక్షాదారాలు లేవని స్పష్టం చేశారూ

రాజకీయ కక్ష్యలో భాగంగానే కవిత గారిపై అనవసరమైన ప్రయత్నాలు చేసి చివరకు జైలు జీవితం అనుభవించేలా చేసి కుటుంబానికి దూరం చేశారు ...కవిత గారు చెయ్యని తప్పుకు శిక్ష అనుభవించింది .. జైలు లో ఉన్న జీవిత సమయాన్ని ఎవ్వరు తెచ్చి ఇవ్వగలరు .. నిందారోపణలు చేసినప్పటికీ దైవం తనకు తోడుగా నిలిచింది..

మహిళగా , రాజకీయ అవగాహన ఉన్న నాయకురాలిగా , ఉత్తమ స్థాయిలో లో ఉండి దాదాపు ఆరు నెలలు శిక్షను అనుభవించేలా చేశారు .. లోకంలో తప్పు చేసి శిక్షను అనుభవించే వారి కంటే , చెయ్యని తప్పుకు శిక్షను అనుభవించే వారే ఎక్కువ కల్వకుంట్ల కవిత గారు కూడా అదే విధంగా జైలు జీవితాన్ని గడిపారు...ఇలాంటి అక్రమాలకు పాల్పడిన వారికి తప్పకుండా దేవుడు శిక్షను వేస్తాడు



నిషా లెనిన్
జాగృతి రాష్ట్ర యువజన ఉపాధ్యక్షురాలు

తనకున్న ఓపికనే ఈ రోజు విజయం....సొంత పార్టీ నాయకులు , కార్యకర్తలు , ఇతర పార్టీ నాయకులు , కార్యకర్తలు ఆడబిడ్డ అని చూడకుండా నోటికి ఎంతొస్తే అంత మాట్లాడారు రాష్ట్ర రాజకీయాల్లో మహిళను అని చూడకుండా వేధించారు , ఎన్నో రకాల పోస్టర్లతో , వీడియోలతో విపరీతమైన ట్రోల్స్ చేసినప్పటికీ కవిత గారు ఎక్కడ కూడ కుంగలేదు.. నిజాయితీని నమ్ముకొని ఉన్న తనకు ఈ రోజు న్యాయం దక్కింది.... తన మౌనంతో అందరి నోర్లు ముపించింది


తెలంగాణ రాష్ట్ర సాధనలో తన పాత్ర చాలా గొప్పది.. విదేశాల్లో సొంత జీవితాన్ని వదిలిపెట్టుకొని , కడుపులో బిడ్డను చేతిలో చంటి పిల్లాడిని పట్టుకొని నా వంతు గా నేను ఉద్యమంలో ఉండాలి అని ఎంతో మందికి ప్రేరణ నిలిచింది...ఉద్యమ జెండా పట్టింది , నాయకత్వం వహించింది , ఢిల్లీలో తన గొంతును వినిపించింది , పోరాడింది , గెలిచింది.

నా అనుకున్న వాళ్లు తన పక్క లేకున్న కాళ్ళు అధరలేదు , ధైర్యం కోల్పోలేదు , తన దారి ముళ్ళ దారి అయినప్పటికీ కవాత్తు చేస్తూ ముందుకు సాగింది , ఎత్తిన పిడికిలి దించలేదు , మొహంలో చిరునవ్వు కోల్పోకుండా బాధలో ఉన్న బంధాలను అలుముకున్నది ...పెద్ద యుద్ధమే చేసింది చివరకు ఏ ఆధారాలు లేవని కోర్టు చెప్పేసరికి నోరోల్లపెట్టింది మత రంగు పూసుకున్న ఆ ప్రభుత్వం ..

## భూ వివాదంతో వదినపై హత్యాయత్నం

### - నలుగురు నిందితుల అరెస్ట్

మోత్కూర్, 27 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలంలో భూ వివాదం కారణంగా ఒక మహిళపై జరిగిన ప్రాణాంతక దాడి కేసులో పోలీసులు నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పాలడుగు గ్రామానికి చెందిన బొంత అశోక్ (ఏ–1)కు, అతని వదిన బొంత లక్ష్మి అలియాస్ వెంకటమ్మతో భూమి విషయంలో గొడవలు ఉన్నాయి. ఈ క్రమంలో ఆమెను హతమార్చాలని అశోక్ తన బంధువులతో కలిసి ప్లాన్ వేశాడు. పథకం ప్రకారం, ఫిబ్రవరి 23న మోత్కూర్ చెరువుకట్ట వద్ద ఓ వ్యక్తి దగ్గర 450 రూపాయలకు కత్తిని కొనుగోలు చేశారు.ఫిబ్రవరి 24వ తేదీన లక్ష్మి తన వ్యవసాయ భూమి నుండి తిరిగి ఇంటికి వస్తుండగా, నిందితులు అశోక్, సూర నరేష్, ఓర్సు నర్సింహ ఆమెను అడ్డుకున్నారు. నిందితులు ఆమెను పట్టుకోగా, అశోక్ కత్తితో లక్ష్మిపై తీవ్రంగా దాడి చేశాడు. రక్తస్రావంతో ప్రాణభయంతో ఆమె గ్రామం వైపు పరుగులు తీయగా, స్థానికులు గమనించి 108 అంబులెన్స్‌లో భువనగిరి ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో ఆమెను మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని అపోలో ఆసుపత్రికి తరలించారు.అరెస్టయిన నిందితులు:ఏ –1 బొంత అశోక్ (37)ఏ–2 సూర నరేష్ (24)ఏ –3 ఓర్సు నర్సింహ (24)ఏ –4 ఓర్సు కృష్ణ (34) బాధితురాలి సోదరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారు. గురువారం (ఫిబ్రవరి 26) మధ్యాహ్నం నిందితులు షిఫ్ట్ కారులో పారిపోతుండగా పోలీసులు వారిని పట్టుకున్నారు. వారి వద్ద నుండి హత్యకు ఉపయోగించిన కత్తి, ఒక బైక్ (టీఎస్ 30 కే 0612), ఒక షిఫ్ట్ కారు (టీఎస్ 11 ఈ జెడ్ 3123) మరియు 4 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను రిమాండ్‌కు తరలిస్తున్నట్లు మోత్కూర్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వెల్లడించారు.



PRESS RELEASE
Cr. No. 42/2026, U/s 61(2), 126(2), 109 (1) 238 R/w 3 (5) B.N.S Act. MOTHKUR PS

కేసు వివరాలు:-

పాలడుగు గ్రామానికి చెందిన నిందితులు A-1. బొంత అశోక్ A-2. సూర నరేష్ చిన్నపడిశాల గ్రామానికి చెందిన A-3. ఓర్సు నర్సింహ A-4. ఓర్సు కృష్ణ లు భూ వివాదం కారణంగా A-1 యొక్క వదిన అయిన బొంత లక్ష్మి @ వెంకటమ్మను చంపడానికి నేరపూరిత కుట్ర పన్ని. ఆ కుట్ర ప్రకారం, ముందుగా వేసుకున్న పథకం ప్రకారం A-1 నుండి A-4 లు కలిసి తేది: 23.02.2026 రోజు మోత్కూర్ చెర్వుకట్ట దగ్గర కత్తులు తయారు చేసే చవాన్ సంతోష్ వద్ద 450 రూపాయలకు ఒక కత్తిని కొని , అదే రోజు సాయంత్రం A-1 దొడ్డి దగ్గర రూంలో పెట్టి అందరూ కలిసి మందు తాగి. వారు అనుకున్న ప్రకారం మరుసటి రోజు తేది. 24.02.2025 రోజున A-1 నుండి A-3 లు A-1 యొక్క బైక్ నెంబర్ TS-30-K-0612 గల దానిపై A-1 దొడ్డి వద్దకు వెళ్ళి పబ్బు రమేష్ వద్ద కల్లు తాగుతూ కాపు కాచి కూర్చుని, వ్యవసాయ భూమినుండి తిరిగి ఇంటికి వెలుతున్న బొంత లక్ష్మి ని చంపాలనే ఉద్దేశ్యంతో అడ్డుకుని, A-2 మరియు A-3 లు బొంత లక్ష్మి ని పట్టుకోగా. A-1 బొంత లక్ష్మి పై కత్తితో దాడి చేసి పారిపోగా, తీవ్ర రక్తస్రావం అవుతుండగా ఆమె తప్పించుకుని గ్రామం వైపు పరిగెత్తి ఊరి చివర పడిపోగా చుట్టుపక్కల వాళ్ళు చూసి 108 అంబులెన్స్‌లో భువనగిరిలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, ఆమె కండిషన్ సీరియస్ గా ఉన్నందున హైదరాబాద్ లోని అపోలో ఆసుపత్రి కి తరలించడం జరిగినది. తప్పించుకొని పారిపోయిన పై నలుగురు నేరస్తులను తేది 26.02.2026 రోజు పోలీసు వారు పట్టుబడి చేసినారు.

నేరస్తుల వివరాలు :

| | |
|---|---|
| A-1. | బొంత అశోక్ @ ఆశయ్య తండ్రి: రాములు, వయస్సు: 37 సంవత్సరాలు, కులం: వడ్డెర, Occ: వ్యవసాయం, R/o పాలడుగు గ్రామం మోత్కూరు మండలం, యాదాద్రి-భోంగిర్ జిల్లా |
| A-2. | సూర నరేష్ S/o వెంకన్న, వయస్సు:24 సంవత్సరాలు, కులం: వడ్డెర, Occ: కూలీ R/o పాలడుగు గ్రామం N/o తొండ తిరుమలగిరి, (v) & (m) సూర్యాపేట జిల్లా |
| A-3. | ఓర్సు నర్సింహ స/ఓ యాదగిరి, వయస్సు: 24 సంవత్సరాలు, కులం: వడ్డెర, Occ: కూలీ R/o చిన్నపడిశాల గ్రామం, అడ్డగూడూరు మండలం, యాదాద్రి-భోంగిర్ జిల్లా |
| A-4. | ఓర్సు కృష్ణ స/ఓ యాదగిరి, వయస్సు: 34 సంవత్సరాలు, కులం: వడ్డెర, Occ: వ్యవసాయం, R/o చిన్నపడిశాల గ్రామం, అడ్డగూడూరు మండలం, యాదాద్రి-భోంగిర్ జిల్లా |

బాధితురాలి వివరాలు:-

శ్రీమతి బొంత లక్ష్మి @ వెంకటమ్మ, వయస్సు 36 సం॥లు, కులం : వడ్డెర, Occ: వ్యవసాయం, R/o పాలడుగు గ్రామం మోత్కూరు మండలం, యాదాద్రి-భోంగిర్ జిల్లా

చిన్నపడిశాల గ్రామానికి చెందిన బాధితురాలి అక్క రూపాణి చంద్రమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, యాదాద్రి-భువనగిరి జిల్లా SP గారి ఆదేశాల మేరకు, శ్రీ. P. మధుసూదన్ రెడ్డి DSP గారు C. వెంకటేశ్వర్లు, ఇన్స్పెక్టర్ మోత్కూర్ మరియు వారి సిబ్బందితో క్రైమ్ టీం లను ఏర్పాటు చేసి త్వరితగతిన తేది 26.02.2021 రోజు మధ్యాహ్నం సమయములో నేరస్తులగు A-1. బొంత అశోక్ A-2. సూర నరేష్ చిన్నపడిశాల గ్రామానికి చెందిన A-3. ఓర్సు నర్సింహ A-4. ఓర్సు కృష్ణ లు TS 11 EZ 3123 నెంబరు గల షిఫ్ట్ కారులో పారిపోతుండగా పట్టుబడి చేసి వారి నుండి హత్య కు ఉపయోగించిన కత్తి ని, TS-30-K-0612 నెంబర్ బైక్ని, TS 11 EZ 3123 నెంబరు గల షిఫ్ట్ కారుని నలుగురు నేరస్తుల నుండి 4 సెల్ ఫోన్ లని స్వాధీనం చేసుకొని, రిమాండుకు పంపుతున్నాము.

Inspector of Police,
Mothkur PS


## ఘనంగా బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు పబ్బు ప్రవీణ్ జన్మదిన వేడుకలు



మోత్కూర్, 27 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): బిఆర్ఎస్వీ మొత్కూరు మండల అధ్యక్షులు పబ్బు ప్రవీణ్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన తిరుమలగిరిలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డా.గాదరి కిషోర్ కుమార్ గారు. నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి గారు మరియు బీఆర్ఎస్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు, మాజీ కార్పొరేషన్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి గారిని మర్యాదపూర్వకలగా కలిసి వారి ఆశీస్సులు తీసుకున్నారు.?ఈ సందర్భంగా నాయకులు ప్రవీణ్‌కు శాలువా కప్పి, కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి యువత పాత్ర కీలకమని, భవిష్యత్తులో ప్రవీణ్ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పబ్బు ప్రవీణ్ మాట్లాడుతూ ?"నా జన్మదినం సందర్భంగా పార్టీ అగ్ర నాయకత్వం, పెద్దలు నన్ను ఆశీర్వదించడం చాలా సంతోషంగా ఉంది. వారి మార్గదర్శకత్వంలో మొత్కూరు మండలంలో పార్టీ బలోపేతానికి, విద్యార్థి విభాగం (బిఆర్ఎస్వీ) తరపున సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తాను.

## కోతుల గుప్పిట్లో మోత్కూర్..!

### అడుగు తీసి అడుగు వేయాలంటే భయం..
### వందల సంఖ్యలో కోతుల స్వైరవిహారం..
### ఇళ్లపైకి చేరుతూ జనంపై దాడులు.



మోత్కూర్, 27 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపల్ పట్టణంలోని ప్రస్తుతం కోతుల గుంపుల దాడితో అల్లాడిపోతోంది. గత కొన్ని రోజులుగా పట్టణంలో కోతుల సంఖ్య విపరీతంగా పెరగడమే కాకుండా, అవి మనుషులపై దాడులకు తెగబడుతుండటంతో స్థానికులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఉదయం లేవగానే వందల సంఖ్యలో కోతులు వీధుల్లో తిష్ట వేస్తుండటంతో అడుగు బయట పెట్టాలంటేనే జనం వణికిపోతున్నారు.గతంలో ఎన్నడూ లేని విధంగా కోతులు నేరుగా నివాస గృహాలపైకి చేరుతున్నాయి. మిద్దెలపై ఆడుకుంటున్న పిల్లలపై, పని నిమిత్తం బయటకు వచ్చే మహిళలపై ఒక్కసారిగా విరుచుకుపడుతున్నాయి. ఇప్పటికే కోతుల దాడిలో గాయపడి చాలామంది ఆసుపత్రుల పాలయ్యారు. ఇళ్లలోకి జొరబడి ఆహార పదార్థాలను ఎత్తుకెళ్తున్నాయి. గృహాల కిటికీలు, తలుపులు ఎప్పుడూ మూసి ఉంచుకోవాల్సి వస్తోందని, స్వంత ఇంట్లోనే ఖైదీల్లా బతకాల్సి వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ అధికారులకు, అటవీ శాఖ అధికారులకు. రాజకీయ నాయకులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పరిస్థితిలో మార్పు రాలేదని స్థానికులు మండిపడుతున్నారు. ప్రస్తుతం కొలువుదీరిన నూతన మున్సిపల్ పాలకవర్గం ఈ సమస్యను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. నూతన పాలకవర్గ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ చూపి, అటవీ శాఖ అధికారులతో మాట్లాడి కోతులను పట్టించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## టిప్పర్ ఢీకొని ఒకరి గాయాలు

గీసుకొండ, 27 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): పసునూటి నాగరాజు తండ్రి పేరు ప్రభాకర్ వయస్సు 32 క్యాస్ట్ మున్నూరు కాపు ధర్మారం గీసుకొండ తన యొక్క తండ్రి ప్రభాకర్ 50 సంవత్సరాలు, శుక్రవారం ఉదయం ఏడు గంటల సమయంలో తన యొక్క మోటార్ వాహనంపై రైల్వే గేట్ ధర్మారం సమీపంలో వెళ్తుండగా అటువైపుగా వెళ్తున్న లారీ టిప్పర్ నడుపుతున్న డ్రైవర్ దాన్ని అతివేగంగా అజాగ్రత్తగా నిర్లక్ష్యంగా నడపడం వల్ల తన తండ్రికి ఢీకొట్టగా దానివల్ల తన తండ్రికి తీవ్రమైన గాయాలు అయినాయని వెంటనే అక్కడున్న వారు 108 వాహనంలో తన తండ్రిని ఎంజీఎం ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించాలని అట్టి డ్రైవర్ పై చర్య తీసుకోమని ఫిర్యాదు చేయగా అట్టి టిప్పర్ నడుపుతున్న డ్రైవర్ గుగులోతు వీరన్న తండ్రి పేరు 46 సంవత్సరాలు ఏలుగురు స్టేషన్ సంగెం మండలం వ్యక్తి పై కేసు నమోదు చేయనైనది అతని యొక్క ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది.

## తిరుమలగిరి మున్సిపల్ చైర్మన్‌గా సంకేపల్లి

### రఘునందన్ రెడ్డి బాధ్యతల స్వీకారం
### వైస్ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన గోవిందమ్మ
### ఘనంగా సన్మానించిన మండల పార్టీ నాయకులు



మోత్కూర్, 27 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): తిరుమలగిరి మున్సిపల్ చైర్మన్‌గా సంకేపల్లి రఘునందన్ రెడ్డి, వైస్ చైర్మన్‌గా గోవిందమ్మ శుక్రవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో వేద పండితుల ఆశీర్వచనాల మధ్య వారు తమ పదవీ బాధ్యతలను చేపట్టారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మోత్కూర్ బీఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు పోన్నెబోయిన రమేష్, మాజీ మార్కెట్ చైర్మన్ కొణతం యాకుబ్ రెడ్డి, మాజీ రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు కొండ సోంమల్లు, మరియు మున్సిపల్ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేష్ నూతన పాలకవర్గానికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## యాదవ ప్లీనరీని విజయవంతం చేయండి

### -నల్ల మధు యాదవ్ పిలుపు



మోత్కూరు, 27 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): ఈ నెల 28వ తేదీన హైదరాబాద్‌లోని నాంపల్లి తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో యాదవ జాతీయ యాదవ్ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొక్కు దేవేందర్ యాదవ్.జిల్లా అధ్యక్షులు మేకల రాములు యాదవ్. ఆధ్వర్యంలో నిర్వహించనున్న దక్షిణ భారతదేశ యాదవ ప్లీనరీ సమావేశానికి రాష్ట్రంలోని యాదవ కులస్తులందరూ భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని శ్రీకృష్ణ మాంచాలి యాదవ సంఘం అధ్యక్షులు నల్ల మధు యాదవ్ పిలుపునిచ్చారు.శుక్రవారం మోత్కూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. యాదవ సామాజిక వర్గం భవిష్యత్తులో విద్య, ఉపాధి, రాజకీయ మరియు ఆర్థిక రంగాల్లో ఎదగడానికి అవసరమైన కార్యాచరణను ఈ సమావేశంలో రూపొందించనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఈ సభకు హాజరై యాదవుల ఐక్యతను చాటాలని కోరారు. ఇదే వేదికపై ఇటీవల జరిగిన సర్పంచ్, మున్సిపాలిటీ ఎన్నికల్లో విజయం సాధించిన యాదవ ప్రజాప్రతినిధులను ఘనంగా సన్మానించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొని సభను దిగ్విజయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ



ఇనుగుర్తి, 27 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఎంఈఓ రూపా రాణి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ స్వయం పరిపాలన దినోత్సవానికి ముఖ్య అతిథులుగా స్థానిక సర్పంచ్ తమ్మడపల్లి కుమార్, ఉపసర్పంచ్ సత్తూరి యాదగిరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఈఓ రూపా రాణి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి పదవ తరగతి పరీక్షలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు తమ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం ఈ స్వయం పరిపాలన దినోత్సవంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చంద్రబాబు సంపాదన ఆరు లక్షల కోట్లు లక్ష్మిపార్వతి సంచలన ఆరోపణలు



ఏపీ న్యూస్, 27 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): ఏపీ సీఎం చంద్రబాబు కు లక్షల కోట్లు సంపాదించాలనే లక్ష్యం తప్ప ప్రజలకు మేలు చేసే ఉద్దేశం లేదని వైసీపీ నాయకురాలు లక్ష్మిపార్వతి ఆరోపించారు. శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడారు. ఇప్పటి వరకు ఆరు లక్షల కోట్లు సంపాదించారని విమర్శించారు.

చంద్రబాబు జీవితమంతా వివాదాస్పదమేనని పేర్కొన్నారు . తన అవసరాలకు ఎవరినైనా వాడుకుంటారని, కాంగ్రెస్‌ను ఒకసారి, నరేంద్ర మోదీని విమర్శించి మరోసారి వారి చెంతకే చేరి లబ్ధిపొందాడని అన్నారు. తిరుమల లడ్డూ ప్రసాదంతో భక్తుల మనోభావాలతో ఆడుకుంటున్నాడని విమర్శించారు.

క్రెడిట్ చోరీలో చంద్రబాబు నిష్ణాతులని, హెరిటేజ్ సంస్థలోని వాటాదారులను కూడా బలవంతంగా బయటకు పంపారని వెల్లడించారు. ఆయన చదువుకునే సమయంలో పరీక్షలను వేరే వారితో రాయించి పాసయ్యారని తెలిపారు. కుట్రలకు కేరాఫ్ అడ్రస్ చంద్రబాబు అని విమర్శించారు.

## వివేకా హత్య కేసు.. రెండేళ్ల తర్వాత మళ్ళీ రంగంలోకి సీబీఐ




ఏపీ న్యూస్, 27 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో రెండేళ్ల తర్వాత మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. సుప్రీంకోర్టు సూచనల మేరకు సీబీఐ అధికారులు ఈ కేసులో మరోసారి విచారణను వేగవంతం చేశారు. ఈ క్రమంలోనే శుక్రవారం కడప జిల్లా పులివెందుల పోలీస్ స్టేషన్‌లో అధికారులు విచారణ చేపట్టారు.

నిందితుల బంధువులకు నోటీసులు

ఈ కేసులో ప్రధాన నిందితులుగా ఉన్న వారి కుటుంబ సభ్యులకు సీబీఐ అధికారులు ఇప్పటికే నోటీసులు జారీ చేశారు. సునీల్ యాదవ్ సోదరుడు కిరణ్‌కుమార్ యాదవ్, భరత్‌కుమార్ యాదవ్ సోదరుడు మహేంద్ర యాదవ్‌లను విచారణకు రావాల్సిందిగా ఆదేశించారు. శుక్రవారం ఉదయం మహేంద్ర యాదవ్ పులివెందుల పోలీస్ స్టేషన్‌కు చేరుకుని విచారణకు హాజరు కాగా, కిరణ్ యాదవ్ సాయంత్రం లోపు అధికారుల ముందు ప్రవేశించే అవకాశం ఉంది.

అర్ధరాత్రి వాట్సాప్ కాల్‌పై ఆరా

ఈ విచారణలో ప్రధానంగా కాల్ డేటా అంశం కీలకంగా మారింది. వివేకా హత్య జరిగిన రోజు తెల్లవారుజామున 1:42 గంటల సమయంలో కిరణ్ యాదవ్, అర్జున్‌రెడ్డి అనే వ్యక్తికి వాట్సాప్ కాల్ చేసినట్లు సీబీఐ గుర్తించింది. ఆ సమయంలో వారిద్దరి మధ్య ఏం చర్చ జరిగింది? అంత అర్ధరాత్రి కాల్ చేయాల్సిన అవసరం ఏమొచ్చింది? అనే కోణంలో అధికారులు ఆరా తీస్తున్నారు. ఇప్పటికే ఈ నెల 20వ తేదీన హైదరాబాద్‌లో వీరిద్దరిని ప్రాథమికంగా ప్రశ్నించిన అధికారులు, మరింత లోతైన సమాచారం కోసం ఇప్పుడు పులివెందులలో విచారణ కొనసాగిస్తున్నారు. రెండేళ్ల తర్వాత సీబీఐ మళ్ళీ యాక్టివ్ అవ్వడంతో ఈ కేసులో ఎలాంటి మలుపులు తిరుగుతాయనేది ఉత్కంఠగా మారింది.

## ఏపీలో పరువు హత్య కలకలం




ఏపీ న్యూస్, 27 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): ఏపీలో పరువు హత్య కలకలం రేపింది. తమ చెల్లి వేరే కులం వాడిని ప్రేమించి పెళ్లి చేసుకుందని ఆమె సోదరులు యువకుడిని దారుణంగా హత్య చేశారు. ఈ ఘటన తూర్పుగోదావరి జిల్లాలోని ద్వారకపూడిలో చోటు చేసుకుంది. సూర్య ప్రకాష్, సంధ్య అనే జంట కొంతకాలం నుండి ప్రేమించుకుంటున్నారు. ఈ క్రమంలో సూర్య ప్రకాష్ వేరే కులానికి చెందిన యువకుడు కావడంతో పెళ్లికి నిరాకరించారు. దీంతో సూర్య ప్రకాష్, సంధ్య గురువారం అన్నవరంలో పెళ్లి చేసుకున్నారు. అది జీర్ణించుకోలేకపోయిన యువతి సోదరులు సూర్యప్రకాష్ ను ఎలాగైనా హతమార్చాలని ప్లాన్ చేశారు. వేములపల్లిలో యువకుడి కోసం దారికాచి దారుణంగా హతమార్చారు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ జరుపుతున్నారు. సంధ్య రాయవరంలో డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేస్తోంది.

## ఏపీకి మరో భారీ పెట్టుబడి.. ప్లాంట్‌ను ఏర్పాటు చేయనున్న జపాన్ దిగ్గజం 'ప్రొటీరియల్'




ఏపీ న్యూస్, 27 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగంలో మరో కీలక మైలురాయి నమోదైంది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు జపాన్‌కు చెందిన ప్రముఖ పారిశ్రామిక దిగ్గజం 'ప్రొటీరియల్'ముందుకు వచ్చింది. తిరుపతి జిల్లాలోని శ్రీసిటీలో అత్యాధునిక ఎలక్ట్రికల్ స్టీల్ కర్మాగారాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆ సంస్థ అధికారికంగా ప్రకటించింది. అమెరికా-జపాన్ సంయుక్త భాగస్వామ్యంతో నడుస్తున్న ఈ సంస్థ, 'మెట్‌గ్లాస్ ఇండియా' పేరుతో తన కార్యకలాపాలను ప్రారంభించనుంది.

77 మిలియన్ డాలర్ల పెట్టుబడి

ఈ ప్రాజెక్టు తొలి దశలో భాగంగా ప్రొటీరియల్ సంస్థ సుమారు 77 మిలియన్ డాలర్ల (దాదాపు రూ. 640 కోట్లకు పైగా) పెట్టుబడిని పెట్టనుంది. ఈ ప్లాంట్‌లో ప్రధానంగా విద్యుత్ రంగంలో కీలకమైన అల్లాయ్ రిబ్బన్‌ను ఉత్పత్తి చేయనున్నారు. ప్రారంభ దశలో ఏడాదికి 30 వేల టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో ఈ యూనిట్ పనిచేస్తుందని సంస్థ ప్రతినిధులు వెల్లడించారు.

స్థానిక యువతకు జపాన్‌లో శిక్షణ

ఈ పరిశ్రమ ద్వారా సుమారు 200 మందికి నేరుగా ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ముఖ్యంగా స్థానిక యువతకు ఈ ప్లాంట్‌లో ప్రాధాన్యత కల్పిస్తామని సంస్థ సీఈవో శాన్‌స్టాక్ స్పష్టం చేశారు. ఎంపికైన అభ్యర్థులకు జపాన్‌లోని తమ మాతృ సంస్థలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంపై ప్రత్యేక శిక్షణ ఇప్పించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

2026 అక్టోబర్ నుంచి ఉత్పత్తి

అత్యాధునిక జపాన్ సాంకేతికతతో నిర్మితం కానున్న ఈ కర్మాగారం నిర్మాణ పనులను వేగవంతం చేసి, 2026 అక్టోబర్ నాటికి వాణిజ్యపరమైన ఉత్పత్తిని ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. శ్రీసిటీలో ఈ ప్లాంట్ ఏర్పాటు కావడం వల్ల రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి మరింత వేగవంతం కావడమే కాకుండా, అనుబంధ పరిశ్రమలకు కూడా భరోసా లభించనుంది.

## జనసేన పార్టీ కార్యాలయంలో వ్యక్తి హల్‌చల్.. ఇనుప రాడ్డుతో కార్లు ధ్వంసం



ఏపీ న్యూస్, 27 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ఉదయం ఒక్కసారిగా ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఒక వ్యక్తి కార్యాలయంలోకి చొరబడి హల్‌చల్ సృష్టించాడు. తన వెంట తెచ్చుకున్న ఇనుప రాడ్డుతో అక్కడ పార్క్ చేసి ఉన్న రెండు కార్ల అద్దాలను ధ్వంసం చేశాడు. అకస్మాత్తుగా జరిగిన ఈ ఘటనతో పార్టీ కార్యాలయంలోని సిబ్బంది, కార్యకర్తలు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.

నిందితుడు ఇచ్ఛాపురానికి చెందిన వ్యక్తి..

కార్లను ధ్వంసం చేస్తున్న వ్యక్తిని గమనించిన పార్టీ ప్రతినిధులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. మంగళగిరి పట్టణ పోలీసులు హుటాహుటీన ఘటనా స్థలానికి చేరుకుని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల ప్రాథమిక విచారణలో నిందితుడు శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు.ఈ ఘటనను పోలీసులు సీరియస్‌గా తీసుకున్నారు. రాష్ట్ర ఐజీ సర్వశ్రేష్ట త్రిపాఠి, గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ స్వయంగా రంగంలోకి దిగి విచారణ చేపట్టారు. ఈ దాడి వెనుక ఏదైనా కుట్ర దాగి ఉందా? లేక వ్యక్తిగత కారణాలు ఉన్నాయా? అనే కోణంలో పోలీసులు నిందితుడిని విచారిస్తున్నారు. పార్టీ కార్యాలయం వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతను పర్యవేక్షిస్తున్నారు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి




ఏపీ న్యూస్, 27 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): ఏపీలోని నంద్యాల జిల్లాలో శుక్రవారం మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు దుర్మరణం చెందారు. బెంగళూరుకు చెందిన ప్రమోద్ తన కుటుంబ సభ్యులతో కలిసి తిరుపతికి బయలు దేరారు.

నంద్యాల జిల్లా డోన్ జాతీయ రహదారి జగదుర్తి వద్ద వీరు ప్రయాణిస్తున్న కారు క్రేన్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ప్రమోద్ భార్య, కుమారుడు, కుమార్తె మృతి అక్కడికక్కడే మృతి చెందగా తీవ్రంగా గాయపడిన ప్రమోద్‌ను స్థానికులు ఆసుపత్రికి తరలించారు.

## గ్రూప్-1 బ్యాచ్ అధికారులకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ




ఏపీ న్యూస్, 27 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): ఆంధ్రప్రదేశ్, 2018 గ్రూప్-1 నియామకాలపై సుప్రీంకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. ప్రాధాన్యత లేని పోస్టులకు బదిలీ చేస్తూ హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ అభ్యర్థులు సుప్రీంకోర్టులో గతంలో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. తాజాగా అభ్యర్థులు దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఏపీ హైకోర్టు డివిజన్ బెంచ్ ఉత్తర్వులు సరిగానే ఉన్నాయన్న సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. ప్రాధాన్యత ఉన్న పోస్టులు ఇవ్వకపోతే ఉద్యోగాలు చేయలేరా..? అని అభ్యర్థులను ప్రశ్నించింది. ఎక్కడ ఉన్నా జీతం వస్తుంది కదా అని సూచించింది. ఉన్నదాంతో సంతృప్తి పడాలని ధర్మాసనం పేర్కొంది. ఈ సందర్భంగా ఏపీ హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన ఆదేశాలను సుప్రీంకోర్టు సమర్థించింది. దీంతో హైకోర్టు ఆదేశాలు యథాతథంగా అమల్లో కొనసాగనున్నాయి. ఈ తీర్పుతో నియామకాల ప్రక్రియపై నెలకొన్న అనిశ్చితి తొలగినట్లు భావిస్తున్నారు. సంబంధిత అభ్యర్థులకు పోస్టుల కేటాయింపులో స్పష్టత లభించడంతో త్వరలోనే తదుపరి పరిపాలనా చర్యలు చేపట్టే అవకాశముంది.

## 10 సెకన్లలోనే మండలి వాయిదా.. మార్చి 4 వరకు సభ నిలిపివేత



ఏపీ న్యూస్, 27 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో శుక్రవారం తీవ్ర గందరగోళం నెలకొంది. సభ ప్రారంభమైన కొద్దిసేపటికే వాయిదా పడగా, తిరిగి ప్రారంభమైన తర్వాత కేవలం పది సెకన్ల వ్యవధిలోనే చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు సభను వచ్చే బుధవారానికి (మార్చి 4) వాయిదా వేస్తున్నట్లు ప్రకటించడం సంచలనంగా మారింది.

ఘర్షణకు దారి తీసిన అంశాలు..

నేడు ఉదయం సభ ప్రారంభం కాగానే, రాష్ట్రంలోని తాజా పరిస్థితులపై వైసీపీ సభ్యులు ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని చైర్మన్ తిరస్కరించారు. దీనికి నిరసనగా వైసీపీ సభ్యులు చైర్మన్ పోడియం వద్దకు దూసుకెళ్లి నిరసన తెలిపారు. మరోవైపు, తిరుమల లడ్డూ ప్రసాదంపై నిన్న జరిగిన లఘు చర్చలో భాగంగా సభకు సమర్పించిన పత్రాల్లో ఒకటి తప్పుగా ఉందని చైర్మన్ ప్రకటించడం వివాదానికి దారితీసింది. దీనిపై మంత్రి అచ్చెన్నాయుడు స్పందిస్తూ.. 'చైర్మన్ అంటే మాకు అపారమైన గౌరవం ఉంది. తిరుమల నెయ్యి అంశంపై ప్రభుత్వం తరపున ఎన్ని రోజులైనా చర్చించడానికి సిద్ధంగా ఉన్నాం' అని స్పష్టం చేశారు.

పది సెకన్ల డ్రామా..

అంతకుముందు జరిగిన గందరగోళంతో సభను కాసేపు వాయిదా వేశారు. తిరిగి సభ ప్రారంభమవుతుందని సిబ్బంది బెల్ కొట్టగానే, చైర్మన్ మోషేన్ రాజు తన స్థానంలోకి వచ్చి, ఎటువంటి చర్చకు అవకాశం ఇవ్వకుండానే 'సభను వచ్చే నెల 4వ తేదీకి వాయిదా వేస్తున్నాను' అని ప్రకటించి నమస్కారం పెట్టి వెళ్ళిపోయారు. చైర్మన్ తీరుపై టీడీపీ, జనసేన, బీజేపీ ఎమ్మెల్సీలు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. సభ వాయిదా పడినప్పటికీ తమ స్థానాల్లోనే కూర్చుని నిరసన తెలిపారు. తిరుమల లడ్డూ అంశంపై రూల్ 307 కింద స్టేట్‌మెంట్ ఇవ్వడానికి తాము ఇప్పటికే నోటీసు ఇచ్చామని, చర్చకు సిద్ధంగా ఉన్నామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. కాగా, మండలి తిరిగి వచ్చే బుధవారం ఉదయం ప్రారంభం కానుంది.

## ఏపీ హైకోర్టుకు తొలి మహిళా సీజేగా జస్టిస్ లీసా గిల్.. ప్రతిపాదించిన కొలీజియం




ఏపీ న్యూస్, 27 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానానికి కొత్త సారథి రాబోతున్నారు. హైకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ లీసా గిల్‌ను నియమించాలని సుప్రీంకోర్టు కొలీజియం కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసింది. ప్రస్తుతం ఆమె పంజాబ్-హర్యానా హైకోర్టులో సీనియర్ న్యాయమూర్తిగా సేవలందిస్తున్నారు. అయితే, ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తులు రిటైర్ అవ్వడానికి రెండు నెలల ముందే వారి వారసులను ఖరారు చేయాలని కొలీజియం నిర్ణయించింది. న్యాయపాలనలో జాప్యాన్ని నివారించేందుకు ఈ సరికొత్త విధానాన్ని అమలు చేస్తోంది. మద్రాస్ హైకోర్టు సీజేగా జస్టిస్ సుశ్రుత్ అరవింద్ ధర్మాధికారిని కొలీజియం సిఫారసు చేసింది. జస్టిస్ లీసా గిల్ 2014 నుంచి చండీగఢ్ హైకోర్టులో న్యాయమూర్తిగా ఉన్నారు. ఆమె నియామకానికి కేంద్రం ఆమోద ముద్ర వేస్తే, ఏపీ హైకోర్టుకు ఆమె పూర్తిస్థాయి ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపడతారు.

మన క్రాంతి KR TV ఇది వాస్తవ పత్రిక...



## నాయకన్ గూడెంలో పీ.వీ ఫంక్షన్ హాల్ ను ప్రారంభించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి




ఖమ్మం/కుసుమంచి, 27 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): మండల పరిధిలోని నాయకన్ గూడెంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు గొల్లపూడి వీరన్న నూతనంగా నిర్మించిన, పీవీ (పవన్)ఫంక్షన్ హాల్'ను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ప్రత్యేక పూజల అనంతరం రిబ్బన్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎం.పీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి వసతులు ఉండటం సామాజిక కార్యక్రమాలకు దోహదపడుతుందని అన్నారు. వివాహాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సమావేశాలు నిర్వహించేందుకు ఈ ఫంక్షన్ హాల్ ఎంతో ఉపయోగపడుతుందని, పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధికి తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం కాంగ్రెస్ పార్టీగ్రామ అధ్యక్షుడు గొల్లపూడి వీరన్న, సూర్య కళ దంపతులు, వారి కుటుంబ సభ్యులు ఎం.పీ ని సత్కరించారు. ఈ కార్యక్రమంలో, గ్రామ సర్పంచ్ కంచరి సైదమ్మ కొండల్, ఉపసర్పంచ్ భీష్మాచారి, మండల నాయకులు బజ్జూరి వెంకటరెడ్డి, కొమురెల్లి లింగారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కంచర్ల సుధీర్ రెడ్డి, నాయకులు కంచర్ల వీరారెడ్డి, కంచర్ల పవన్ రెడ్డి, మైనారిటీ నాయకులు ఎం.డి జహంగీర్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ చేతులమీదుగా శ్రీ వెంకటేశ్వర జనరల్ మెడికల్ స్టోర్ ప్రారంభం



కుత్బుల్లాపూర్ , 27 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): రంగారెడ్డి నగర్ 127 డివిజన్ నెహ్రు నగర్ ఆస్బెస్టాస్ కమాన్ వద్ద సిహెచ్. భూపతి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ వెంకటేశ్వర జనరిక్ మెడికల్ స్టోర్ ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.పేదలు అధికంగా నివసించే జగద్గిరిగుట్ట ప్రాంతంలో ఏర్పాటు చేసిన మెడికల్ షాప్ వినియోగదారులకు చౌక ధరలో మందులను అందించి దినదినాభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, సీనియర్ నాయకురాలు తారక రాణి, సీనియర్ నాయకులు సుధాకర్, సాబేర్, క్రాంతి యాదవ్, జల్దా లక్ష్మీనాథ్, కార్తీక్ గౌడ్, బాలు నేత, ఎర్వ సాయికిరణ్, టీంకు గౌడ్, కరుణా , మేరీ, అల్లావుద్దీన్, గిరి, ఆశం, తదితరులు పాల్గొన్నారు.

## కొమ్మాల జాతరలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి చాడ కొమరారెడ్డి








గీసుకొండ, 27 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): ఆధ్యాత్మిక వైభవానికి ప్రతీకగా నిలిచిన కొమ్మాల జాతర ఇక అభివృద్ధి పనులతో కొత్త రూపం సంతరించుకుంటోంది వరంగల్ జిల్లా గీసుగొండ మండలంలోని కొమ్మాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం పరిసరాల్లో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. భక్తుల రాకపోకలకు అంతరాయం కలగకుండా ఆర్చి నుంచి కొమ్మాల గుడి వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. తాగునీటి సదుపాయాల ఏర్పాటు, విద్యుత్ దీపాల ఏర్పాటు, ముమ్మరంగా చేపట్టారు. ఆలయ ప్రాంగణంలో శుభ్రతా కార్యక్రమాలు ప్రత్యేకంగా నిర్వహిస్తున్నారు. జాతరకు వేలాది మంది భక్తులు తరలివస్తుండటంతో భద్రతా చర్యలను కూడా కట్టుదిట్టం చేశారు. తాత్కాలిక పార్కింగ్ స్థలాలు, వైద్య శిబిరాలు ఏర్పాట్లు పూర్తి స్థాయిలో జరుగుతున్నాయి. స్థానిక ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనులు పరిశీలిస్తూ, జాతరను విజయవంతం చేయడానికి కృషి చేస్తున్నామని పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి చాడ కొమరారెడ్డి తెలిపారు.

## గవర్నమెంట్ స్కూల్లో విద్యార్థి విద్యార్థులకు మంచి ఆహారం (భోజనం)అందించిన రాజ్ సేన వ్యవస్థాపకుడు రాజేష్ కంబ్లె



కుత్బుల్లాపూర్, 27 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): జగద్గిరి గుట్ట 126 డివిజన్ లో ని ఉమాదేవి నగర్, ప్రభుత్వ పాఠశాలలో స్ఫూర్తిదాయకమైన సేవా ఆధారిత చొరవ జరిగింది. భీమ్ రాజ్ సేన వ్యవస్థాపకుడు కాంబ్లే రాజేష్ తన అంకితభావంతో కూడిన బృందంతో కలిసి విద్యార్థుల కోసం ప్రత్యేక భోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. పిల్లలు పాఠశాల అధికారులతో వ్యక్తిగతంగా సంభాషించినప్పుడు వాతావరణం చిరునవ్వులు, ఆశ ప్రేరణతో నిండిపోయింది. వారి దీర్ఘకాల సమస్యలను అర్థం చేసుకుని, పాఠశాల కోసం ఒక ఉపాధ్యాయుడిని అధికారికంగా స్పాన్సర్ చేయడం ద్వారా తన మునుపటి వాగ్దానాన్ని నెరవేర్చాడు - విద్యార్థులకు మెరుగైన విద్యా మార్గదర్శకత్వం నిరంతర అభ్యాస మద్దతు లభించేలా చూసుకున్నారు. ఇంకొక అడుగు ముందుకు వేసి, భద్రత మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి (సి సి టీ వి)సంస్థాపనతో పాటు, రాబోయే రోజుల్లో పాఠశాల భవనం యొక్క పూర్తి పునరుద్ధరణ పనులు ప్రారంభమవుతాయని ఆయన యాజమాన్యానికి గట్టిగా హామీ ఇచ్చారు, గతంలో చర్చించినట్లుగా. ఈ చొరవ కేవలం భోజనం అందించడం గురించి కాదు - ఇది కలలను పోషించడం, విద్యను బలోపేతం చేయడం తదుపరి తరానికి సురక్షితమైన భవిష్యత్తును నిర్మించడం గురించి. సేవ, నిబద్ధత చర్య - నిజమైన మార్పు వైపు దారితీస్తాయి.అని అన్నారు అదేవిధంగా ఏ సమస్య వచ్చినా ముందుండి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో స్కూల్ పిల్లలు టీచర్లు వారి స్టాపు మిత్ర బృందం తదితరులు పాల్గొన్నారు

## కంచనపల్లి గ్రామంలో వనిత టీ స్టాల్ ప్రారంభం



రఘునాథపల్లి, 27 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): రఘునాథపల్లి మండలం కంచనపల్లి గ్రామంలో వనిత టీ స్టాల్‌ను జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు మరియు జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చంద్ర రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు తొలి ప్రాధాన్యత ఇస్తూ వారి సాధికారతకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి మహిళలకు లభించే ప్రతి అవకాశాన్ని ప్రోత్సహిస్తూ, వారు అన్ని రంగాల్లో ముందంజలో ఉండేలా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అబ్రహం , మండల అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్ , యువజన నాయకులు లోనే శ్రవణ్ , మార్కెట్ డైరెక్టర్ పర్వ సిద్దేశ్ , వనిత టీ స్టాల్ నిర్వాహకురాలు గొంగల జమున , నారగోని కుమార్ , గ్రామ మహిళలు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఉత్సహభరిత వాతావరణంలో ముగిసింది.

## జలమండలి అధికారులను కలిసిన మాజీ కార్పొరేటర్ సబిహా గౌసుద్దీన్



కూకట్పల్లి, 27 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ జలమండలి డైరెక్టర్ నారాయణ , జనరల్ మేనేజర్ హరిశంకర్ , మేనేజర్ అన్వేత్ లతో కలిసి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సబిహా గౌసుద్దీన్ మాట్లాడుతూ అల్లాపూర్ మరియు గాయత్రి నగర్ డివిజన్ల బస్తీ అసోసియేషన్ ప్రతినిధుల వినతిపత్రాలను సమర్పిస్తూ, బస్తీలలో నెలకొన్న తాగునీటి సరఫరా, డ్రైనేజీ మరియు ఇతర ప్రాథమిక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలియజేశారు. ప్రజల సమస్యలను సానుకూలంగా స్వీకరించిన అధికారులు, వాటిని సమగ్రంగా పరిశీలించి తక్షణమే పరిష్కార చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ జుబేరుద్దీన్

## శ్రీ శ్రీ శ్రీ రాజరాజేశ్వరి దేవి పంచమ వార్షికోత్సవ లో పాల్గొన్న మందాడి శ్రీనివాసరావు



కూకట్పల్లి, 27 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): కే పి హెచ్ పి డివిజన్ భగత్ సింగ్ నగర్ ఫేస్ 1 లోని శ్రీ శ్రీ శ్రీ రాజరాజేశ్వరి దేవస్థానం పంచమ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శత చండీ మహాయాగం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి తీర్థ ప్రసాదములు స్వీకరించడం జరిగింది.. ఈ నేపథ్యంలో వేద పండితులు మందడి శ్రీనివాసరావు ను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ తల్లి విగ్రహ పున: ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం



కుత్బుల్లాపూర్ , 27 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): నిజాంపేట్ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్--15వ వార్డులో ఉన్న శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు నిర్వహించిన విగ్రహ పునః ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, హోమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం హన్మంత్ రెడ్డి,అమ్మవారికి ప్రత్యేక పూజలు సమర్పించి నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, శాంతి సమృద్ధులతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి ప్రాంతీయ ప్రజల సంక్షేమానికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు, మహిళలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మాజీ కౌన్సిలర్ రంగారావు షష్టిపూర్తి వారి మనవడి మొదటి పుట్టిన రోజు సందర్భంగా కలసి శుభాకాంక్షలు తెలిపిన కోలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్, 27 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): నియోజకవర్గం మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బి. రంగా రావు, "షష్టిపూర్తి" వారి మనవడి మొదటి పుట్టినరోజు సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, హాజరై కార్యక్రమాన్ని శోభాయమానం చేశారు. ఈ సందర్భంగా ఆయన చిన్నారిని ఆశీర్వదించి, రంగా రావు, కి షష్టిపూర్తి శుభాకాంక్షలు తెలియజేశారు. రంగా రావు, పార్టీకి, ప్రజలకు అందించిన సేవలను కొనియాడుతూ, భవిష్యత్తులోనూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## పేదవాడి కలను నిజం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

### పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి




గీసుకొండ, 27 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): గంగదేవిపల్లె గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. పరకాల నియోజకవర్గ శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి చేతుల మీదుగా గంగదేవి పల్లెలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది. గ్రామస్తుల మధ్య ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన రేవూరి ప్రకాష్ రెడ్డి 'ఇల్లు అనేది కేవలం నాలుగు గోడలు కాదు అది ఒక కుటుంబానికి భద్రత, గౌరవం, భవిష్యత్తు. గంగదేవిపల్లెలో ఏ ఒక్క కుటుంబం కూడా ఇల్లు లేకుండా ఉండకూడదు' అని స్పష్టం చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి చాడ కొమ్మర రెడ్డి, మాజీ ఎంపీపీ భీమగాని సౌజన్య, ఆకుల రుద్ర ప్రసాద్, స్థానిక సర్పంచ్ స్వరూప రమేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## బాల్య స్నేహితురాలి కుటుంబానికి అండగా



ఇనుగుర్తి, 27 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): మానవ సంబంధాలు కనుమరుగవుతున్న నేటి సమాజంలో స్నేహితురాలి కుటుంబానికి అండగా నిలిచిన బాల్య స్నేహితులు ఈ సంఘటన ఇనుగుర్తి మండల కేంద్రంలో శు క్రవారం చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల పదవ తరగతి 2009-2010 బ్యాచ్ కి చెందిన తమ చిన్ననాటి స్నేహితురాలు శైలజ ఇటీవల గుండెపోటుతో మరణించగా ఈ విషయం తెలుసుకున్న చిన్ననాటి స్నేహితులు అంతా కలసి 70 వేల రూపాయలు శైలజ చిన్న కూతురు వర్షిని పేరు మీద ఫిక్స్ డిపాజిట్ చేసి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో2009-20210 బ్యాచ్ కి చెందిన పదవ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

# కీళ్ల నొప్పులు ఉన్నవారు ఈ జీవనశైలి మార్పులు చేసుకుంటే నొప్పులను తగ్గించుకోవచ్చు..!

స్పోర్ట్స్ న్యూస్, 27 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): మారిన జీవన విధానం కారణంగా 30 ఏళ్ల వయసులోనే చాలా మంది కీళ్ల సమస్యలతో బాధపడుతున్నారు. ఈ సమస్య ఇప్పుడు సర్వసాధారణం అయ్యిందని చెప్పవచ్చు. ఎక్కువ సేపు కూర్చొని పని చేయడం వల్ల వెన్నునొప్పి, మెట్లు ఎక్కేటప్పుడు మోకాళ్ల నొప్పులు, ల్యాప్‌టాప్ లు ఉపయోగించడం వల్ల భుజాల నొప్పి వంటి సమస్యలతో బాధపడే యువత సంఖ్య రోజురోజుకూ పెరుగుతుందని చెప్పవచ్చు. అయితే చాలా మంది ఈ నొప్పులను తేలికగా తీసుకుంటూ ఉంటారు. కానీ 30 ఏళ్ల వయసులో వచ్చే ఈ నొప్పులను తేలికగా తీసుకోకూడదని, వీటిని విస్మరించకూడదని వైద్యులు చెబుతున్నారు. కొన్ని రకాల నొప్పులను జీవనశైలిలో మార్పుల ద్వారా తగ్గించుకోవచ్చు. అయితే కొన్ని రకాల నొప్పులకు మాత్రం తప్పకుండా చికిత్స తీసుకోవాలని లేదంటే అవి మరింత తీవ్రమయ్యి కీళ్ల ఆరోగ్యం దెబ్బతినడంతో పాటు దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలుగా మారే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఈ నొప్పులకు ప్రధాన కారణం జీవనశైలినే అని కూడా వారు చెబుతున్నారు.



సరైన భంగిమ అవసరం..

ఆఫీస్ లో డెస్క్ ల వద్ద కూర్చోవడం, సెల్‌ఫోన్ స్క్రోల్ చేస్తూ కూర్చోవడం వల్ల ఈ నొప్పులు ఎక్కువగా వస్తున్నాయని వైద్యులు అభిప్రాయపడుతున్నారు. శారీరక శ్రమ తగ్గడం, సరైన భంగిమలో కూర్చోకపోవడం వల్ల, ఎక్కువ సమయం కూర్చోవడం వల్ల కండరాలు బలహీనపడతాయి. వెన్నెముక, తుంటి, మోకాళ్లు, భుజాలు వంటి కీళ్లపై ఒత్తిడి ఎక్కువగా పడుతుంది. కూర్చునేటప్పుడు సరైన భంగిమలో కూర్చోకపోవడం వల్ల మెడ, వీపుపై కూడా ఒత్తిడి పడుతుంది. దీంతో కాలక్రమేణా కండరాలు బలహీనంగా తయారవ్వడంతోపాటు నొప్పికి కూడా దారి తీస్తుంది. కీళ్ల నొప్పులతో బాధపడే వారు జీవనశైలిలో మార్పులు చేసుకోవడం వల్ల ఈ సమస్యల నుండి సులంగా బయటపడవచ్చు.

ఈ లక్షణాలను విస్మరించవద్దు..

రోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, సరైన భంగిమలో కూర్చోవడం, శరీర బరువును అదుపులో ఉంచుకోవడం, స్క్రీన్ సమయాన్ని తగ్గించడం, సాగదీసే వ్యాయామాలు చేయడం వల్ల నొప్పులు చాలా వరకు తగ్గుతాయి. అలాగే ఫిజియోథెరపీ, గైడెడ్ వర్కౌట్లు చేయడం వల్ల కండరాలు బలంగా తయారవుతాయి. కీళ్ల ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని వైద్యులు చెబుతున్నారు. ఇక జీవనశైలిలో మార్పులు చేసినప్పటికీ కీళ్ల నొప్పులు తగ్గకపోతే అది కీలు లోపల నిర్మాణ సమస్యలను సూచిస్తుంది. కీళ్ల నొప్పులతో పాటు కీళ్ల చుట్టూ వాపు, విశ్రాంతి సమయంలో కూడా నొప్పి ఉండడం, కీళ్లు కదిలించేటప్పుడు శబ్దాలు రావడం వంటి లక్షణాలను విస్మరించకూడదు. ఈ లక్షణాలు మృదులాస్థి దెబ్బతినడం, స్నాయువు ఒత్తిడి వంటి సమస్యలను సూచిస్తాయి. ఇటువంటి లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యుడిని సంప్రదించి తగిన చికిత్స తీసుకోవడం చాలా అవసరం. 30 ఏళ్ల వయసులో కీళ్ల నొప్పులు రావడం సాధారణమైన విషయం కాదని ఇవి మన జీవనశైలికి ఒక హెచ్చరిక సంకేతం వంటివి అని ఈ నొప్పులను నిర్లక్ష్యం చేస్తే తీవ్ర నష్టాన్ని చూడాల్సి వస్తుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

# రోజూ పరగడుపునే 30 రోజుల పాటు కొబ్బరినీళ్లను తాగితే కలిగే లాభాలు ఇవే..!

స్పోర్ట్స్ న్యూస్, 27 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): నిద్ర లేచిన తరువాత కొందరు నీరు తాగుతూ ఉంటారు. కొందరు టీ లేదా కాఫీ తాగుతారు. అయితే నీరు లేదా కెఫిన్ కు బదులుగా కొబ్బరి నీరు తాగితే ఏమవుతుందో మీకు తెలుసా. ఉదయం నిద్ర లేచిన తరువాత శరీరం డీహైడ్రేటెడ్ గా ఉంటుంది. కొబ్బరినీళ్లల్లో పొటాషియం, మెగ్నీషియం వంటి ఎలక్ట్రోలైట్స్ ఉంటాయి. కనుక శరీరం త్వరగా హైడ్రేట్ అవుతుంది. దీంతో శరీరంలో ద్రవ్య సమతుల్యత మెరుగుపడుతుంది. ఉదయం పూట కొబ్బరి నీరు తాగడం వల్ల అలసట తక్కువగా ఉంటుందని కూడా వైద్యులు చెబుతున్నారు. అలాగే కొబ్బరి నీరు పొట్టకు తేలికగా ఉంటుంది. ఉదయం తీసుకోవడం వల్ల ఒత్తిడి లేకుండా జీర్ణవ్యవస్థను మేల్కొలపడానికి ఇది సహాయపడుతుంది. ఉబ్బరం తక్కువగా ఉండడంతో పాటు ప్రేగు కదలికలు ఎక్కువగా ఉంటాయి. అదే విధంగా కొబ్బరి నీరు కణాల హైడ్రేషన్ ను ప్రోత్సహిస్తుంది. ఆక్సిజన్, పోషకాలు శరీరమంతా సమర్థవంతంగా సరఫరా కావడంలో సహాయపడుతుంది. దీని వల్ల శక్తి రోజంతా స్థిరంగా ఉంటుందని వైద్యులు చెబుతున్నారు.




చర్మం, జుట్టు ఆరోగ్యానికి..

కొబ్బరి నీరు సహజంగానే పొటాషియంను ఎక్కువగా కలిగి ఉంటుంది. ఇది సోడియం స్థాయిలను సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది. కాలక్రమేణా రక్తపోటు స్థాయిలు పెరగకుండా ఇది సహాయపడుతుంది. పండ్లు, కూరగాయలు ఎక్కువగా తినని వారు కొబ్బరి నీరు తాగడం వల్ల శరీరానికి తగినంత పొటాషియం అంది రక్తపోటు స్థాయిలు పెరగకుండా ఉంటాయి. కొబ్బరి నీరు తాగడం వల్ల శరీరం హైడ్రేటెడ్ గా ఉండడంతో పాటు ఖనిజాలు కూడా ఎక్కువగా అందుతాయి. దీంతో చర్మం, జుట్టు ఆరోగ్యం మెరుగుపడుతుంది. చర్మం, పెదవులు పొడిబారడం వంటి సమస్యలు తగ్గుతాయి. కొబ్బరినీరు తాగడం వల్ల బరువు తగ్గవచ్చా వంటి సందేహాలు కూడా చాలా మందికి వస్తూ ఉంటాయి. అయితే ఇది స్వయంగా కొవ్వును కరిగించదని కానీ కొబ్బరి నీటిని తాగడం వల్ల ఉదయం అల్పాహారం తీసుకునే మోతాదు తగ్గడంతో పాటు చక్కెర పానీయాలు తీసుకోవాలనే కోరిక కూడా తగ్గుతుందని వైద్యులు తెలియజేస్తున్నారు. కొబ్బరి నీటిని తాగడం వల్ల హైడ్రేషన్ మెరుగుపడుతుంది. దీంతో ఆకలి సంకేతాలు పరోక్షంగా మారుతాయి. దీంతో చక్కటి సమతుల్య ఆహారాన్ని ఎంచుకునే వీలు ఉంటుంది.

మితంగానే తీసుకోవాలి..

కొబ్బరి నీరు ఆరోగ్యానికి మంచివే అయినప్పటికీ వీటిని కూడా మితంగానే తీసుకోవాలి. ఎక్కువ పొటాషియం స్థాయిలతో బాధపడే వారు మూత్రపిండాల సమస్యలతో బాధపడే వారు, డయాబెటిస్ తో బాధపడే వారు ఈ నీటిని తీసుకునే విషయంలో జాగ్రత్తగా ఉండడం చాలా అవసరం. రోజూ ఒక గ్లాస్ ( 200 -250 ఎమ్ఎల్) మోతాదులో మాత్రమే తీసుకోవాలి. రోజూ క్రమం తప్పకుండా 30 రోజుల పాటు తీసుకోవడం వల్ల హైడ్రేషన్ తో పాటు జీర్ణక్రియ మెరుగుపడడం, చర్మఆరోగ్యం మెరుగుపడడాన్ని గమనించవచ్చు. చక్కెర కలిగిన శీతల పానీయాలు, జ్యూస్ ల కంటే కొబ్బరి నీరు ఎల్లప్పుడూ ఒక ఉత్తమమైన ఎంపిక అని వైద్యులు సూచిస్తున్నారు.



క్రాంతి
శనివారం 28 ఫిబ్రవరి 2026

# క్రీడలు

epaper.krtvnews.com



### అవి అసలు విజయాలా, భారత్‌కు సెమీస్ చేరే అర్హత లేదు

## షాహిద్ ఆఫ్రిది సంచలన వ్యాఖ్యలు!



స్పోర్ట్స్ న్యూస్, 27 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): టీ20 వరల్డ్ కప్ 2026లో భారత్ ప్రదర్శనపై పాకిస్థాన్ మాజీ కెప్టెన్ షాహిద్ ఆఫ్రిది సంచలన వ్యాఖ్యలు చేశాడు. లీగ్, సూపర్-8లో టీమిండియా సాధించిన విజయాలు.. అసలు విజయాలేనా అని విమర్శించాడు. చిన్న జట్లపైనే టీమిండియా ప్రతాపం చూపిస్తుందని, పెద్ద జట్లపై తేలిపోతుందని ఎద్దేవా చేశాడు. వరల్డ్ కప్ 2026లో భారత్‌కు సెమీస్ చేరే అర్హత లేదన్నాడు. టోర్నీలో భారత్ కంటే వెస్టిండీస్ మెరుగైన ప్రదర్శన చేసిందని, సెమీఫైనల్ చేరేందుకు కరేబియన్లకే 100 శాతం అర్హత ఉందని ఆఫ్రిది అభిప్రాయపడ్డాడు. ప్రస్తుతం ఆఫ్రిది వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

షాహిద్ ఆఫ్రిది మాట్లాడుతూ... 'భారత్ చిన్న జట్లను మాత్రమే ఓడించి టీ20 వరల్డ్ కప్ 2026 సెమీఫైనల్‌కు చేరడం టోర్నమెంట్ స్థాయిని దిగజార్చినట్లే. ఈ పోటీ నిష్పక్షపాతంపై ప్రశ్నలు లేవనెత్తుతుంది. బలమైన జట్లను ఎదుర్కొన్నప్పుడు భారత్ అస్థిరంగా కనిపిస్తోంది. ముఖ్యంగా దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో పూర్తిగా ఆధిపత్యం కోల్పోయింది. అమెరికాపై సూర్యకుమార్ యాదవ్ కీలక ఇన్నింగ్స్ ఆడకపోయి ఉంటే ఫలితం మరోలా ఉండేది. అలాగే పాకిస్తాన్‌తో మ్యాచ్‌లో కొన్ని కీలక పరిణామాలు జరిగి ఉంటే భారత్ ఓడిపోయే అవకాశం కూడా ఉండేది. టోర్నీలో భారత్ కంటే వెస్టిండీస్ మెరుగైన ప్రదర్శన చేసింది. సెమీఫైనల్ చేరేందుకు భారత్‌కు అర్హత లేదు. విండీస్ టీమ్ సెమీస్‌కు అర్హత గల టీమ్' అని అన్నాడు.

బలమైన జట్లపై విజయాలు సాధించకపోతే సెమీఫైనల్ అర్హత విలువ తగ్గిపోతుందని షాహిద్ ఆఫ్రిది అంటున్నాడు. ఆఫ్రిది వ్యాఖ్యలు సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారి తీశాయి. కొందరు ఆఫ్రిది విశ్లేషణను సమర్థిస్తుంటే.. మరికొందరు మాత్రం భారత్ సాధించిన విజయాలను ఓర్వలేక ఇలా మాట్లాడుతున్నాడని విమర్శిస్తున్నారు. సూపర్-8లో దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో ఓడి సెమీస్ అవకాశాలను భారత్ సంక్లిష్టం చేసుకున్న విషయం తెలిసిందే. జింబాబ్వేపై గెలిచి సెమీస్ ఆశలను సజీవంగా నిలుపుకొంది. ఇక వెస్టిండీస్‌పై గెలిచి సెమీస్ చేరాలని చూస్తోంది. మార్చి 1న వెస్టిండీస్‌తో భారత్ తలపడనుంది.

## క్రికెటర్ రింకు సింగ్ ఫ్యామిలీలో విషాదం..

### తండ్రి ఖచంద్ర సింగ్ కన్నుమూత



స్పోర్ట్స్ న్యూస్, 27 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): టీమిండియా హార్డ్ హిట్టర్ రింకూ సింగ్ తండ్రి ఖచంద్ర సింగ్ ఇవాళ ఉదయం కన్నుమూశారు. గత కొంతకాలంగా ఆయన లివర్ క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. గ్రేటర్ నోయిడాలోని యథార్థ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన తుది శ్వాస విడిచారు. ఖచంద్ర సింగ్ పరిస్థితి విషమించడంతో ఆయనను వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందించగా ఫలితం లేకుండా పోయింది. ప్రస్తుతం భారత్‌లో జరుగుతున్న టీ20 వరల్డ్ కప్ 2026 జట్టులో రింకూ సింగ్ సభ్యుడిగా ఉన్నారు. తండ్రి ఆరోగ్యం క్షీణించిందన్న వార్త తెలియగానే ఆయన చెన్నైలో జింబాబ్వేతో జరగాల్సిన మ్యాచ్ తర్వాత జట్టును వీడి హుటాహుటిన ఇంటికి చేరుకున్నాడు. టోర్నీలో అతడు మిగిలిన మ్యాచ్‌లకు ఆయన అందుబాటులో ఉంటారా లేదా అన్నది ఇంకా క్లారిటీ రాలేదు. కాగా, రింకూ సింగ్ తండ్రి ఖచంద్ర సింగ్ గ్యాస్ సిలిండర్లు డెలివరీ చేసే సాధారణ కార్మికుడిగా పనిచేస్తూ తన కుమారుడిని క్రికెటర్‌గా తీర్చిదిద్దారు. తన విజయాల్లో తండ్రి ఖచంద్ర సింగ్ పాత్ర ఎంతో కీలకమైందని చాలా ఇంటర్వ్యూలో రింకు సింగ్ ప్రస్తావించారు.

## "యువరాజ్ కంటే అభిషేక్ బెటర్"

### పాకిస్థాన్ మాజీ పేసర్‌కి గట్టిగా ఇచ్చిపడేసిన అశ్విన్



స్పోర్ట్స్ న్యూస్, 27 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): అభిషేక్ శర్మ.. నిన్న జరిగిన జింబాబ్వే మ్యాచ్‌కు ముందు ఈ పేరు సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టింది. అభిషేక్‌ను ప్లేయింగ్ లెవెన్ నుంచి తొలించాలని గట్టిగానే వాదనలు వినిపించాయి. టీ20 వరల్డ్‌కప్ 2026లో అభిషేక్ శర్మ ఆటతీరుపై పాకిస్థాన్ మాజీ పేసర్ మహ్మద్ అమీర్ తీవ్రంగా వ్యాఖ్యానించాడు. గ్రూప్ దశలో అభిషేక్ వరుసగా విఫలమవుతుండగా, "అతనికి డిఫెన్సివ్ గేర్ ఏదీ లేదు.. కేవలం స్లోగర్ మాత్రమే" అంటూ అమీర్ వ్యాఖ్యానించాడు. ఈ వ్యాఖ్యలపై భారత అభిమానులు తీవ్రంగా స్పందించారు. అయితే.. తాజాగా స్పిన్నర్ అశ్విన్ ఘాటుగా సమాధానమిచ్చాడు. తన యూట్యూబ్ ఛానెల్ 'Ash Ki Baat'లో మాట్లాడిన అశ్విన్.. అభిషేక్ శర్మ యువరాజ్ కంటే మెరుగ్గానే ఆడుతున్నాడ చెప్పాడు. "అభిషేక్ స్లోగర్ కాదు. ప్రస్తుతం క్రికెట్‌లో అత్యుత్తమ బ్యాట్ స్వింగ్స్‌లో ఒకడు. అతని మెంటర్ యువరాజ్ సింగ్. నిజం చెప్పాలంటే యూవీ కంటే కూడా మంచి బ్యాట్ స్వింగ్ అభిషేక్‌కి ఉంది. అభిషేక్ బంతిని బాదితే చాలా దూరం వెళుంది. అందుకే కొందరికి అభి స్లోగర్‌లా అనిపిస్తాడు. ఇది ముమ్మాటికీ తప్పుడు వ్యాఖ్య" అని స్పష్టం చేశాడు. అశ్విన్ మరో కీలక విషయాన్ని వెల్లడించాడు. అభిషేక్ పవర్‌పై కాకుండా టైమింగ్‌పై దృష్టి పెట్టాలి. "అతను ప్రతి షాట్‌లో శక్తి పెట్టాల్సిన అవసరం లేదు. సరిగ్గా టైమ్ చేస్తే చాలు, బంతి తన పని తాను చేస్తుంది," అని సూచించాడు. బ్యాటింగ్ కోచ్‌లు సైతం అభికి అదే చెప్పాలని సూచించాడు.

ఇక.. గ్రూప్ స్టేజ్‌లో అభిషేక్ పరిస్థితి నిజంగానే క్లిష్టంగా మారింది. యూఎస్ఏ, పాకిస్థాన్, నెదర్లాండ్స్‌పై డక్స్, అలాగే సూపర్ 8లో దక్షిణాఫ్రికాపై కేవలం 15 పరుగులు చేయడంతో ఫామ్‌పై సందేహాలు వ్యక్త మయ్యాయి. మధ్యలో కడుపు ఇన్‌ఫెక్షన్ కారణంగా నమీబియా మ్యాచ్ మిస్ కావాల్సి వచ్చింది. ఆసుపత్రిలో చికిత్స పొందడంతో పాటు కొంత బరువు సైతం తగ్గాడు. ఇలాంటి పరిస్థితుల్లో అతనిపై వచ్చిన విమర్శలు మరింత ఒత్తిడి సృష్టించాయి. అయితే జింబాబ్వేపై మ్యాచ్‌లో 30 బంతుల్లో 55 పరుగులు (4 ఫోర్లు, 4 సిక్సర్లు) చేసి అభిషేక్ గట్టిగా సమాధానం ఇచ్చాడు.

## 'పలాష్ ముచ్చల్ చాలా మంచివాడు..'

### నటి డైసీ షా కితాబు



స్పోర్ట్స్ న్యూస్, 27 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): భారత మహిళల స్టార్ క్రికెటర్ స్మృతి మందాన, సంగీత దర్శకుడు పలాష్ ముచ్చల్‌ల వివాహం వివిధ కారణాలతో పెళ్లి పీటల మీదనే రద్దైన సంగతి తెలిసిందే. అయితే ఈ పెళ్లి రద్దు వెనుక ప్రధాన కారణాలు బయటకి రాకపోయినా... పలాష్ వల్లే వివాహం ఆగిపోయిందనే వార్తలు షికార్లు చేశాయి. అయితే తాజాగా బాలీవుడ్ నటి డైసీ షా వీరిద్దరి వివాహం రద్దుపై కీలక వ్యాఖ్యలు చేసారు. "పలాష్ వ్యక్తిగతంగా చాలా సంస్కారవంతుడు. మంచి మనసున్న వ్యక్తి. దేవుడిని బలంగా నమ్మే వ్యక్తులు ఎప్పుడూ సానుకూల దృక్పథంతో ఉంటారు, పలాష్ కూడా అదే కోవకు చెందిన వాడు" అని ఆమె పేర్కొన్నారు. స్మృతి మంధానతో విడిపోవడానికి గల కారణాలను ఆమె నేరుగా ప్రస్తావించనప్పటికీ, పలాష్ వైపు ఎటువంటి తప్పు లేదని, ఆయన ఒక 'పాజిటివ్ పర్సన్' అని సర్టిఫికేట్ ఇవ్వడం ద్వారా ఆయనను వెనకేసుకొచ్చినట్లు కనిపిస్తోంది. అయితే డైసీ కామెంట్స్ వెనకాల గల కారణం పలాష్ ను కాపాడటమేనా లేక వీరి మధ్య ఏదైనా రిలేషన్ ఉందా అని నెటిజన్స్ అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

మరోవైపు, ఈ బంధం ముగియడానికి కారణం వ్యక్తిగత విభేదాలే అని కొందరు అంటుంటే.. పలాష్ వెనకాల ఎదో స్టోరీ నడిపించాడని వచ్చిన వార్తలే ప్రధాన కారణమని మరికొందరు విశ్లేషిస్తున్నారు. కాగా ఈ బంధం నుంచి బయట పడి స్మృతి తన కెరీర్ మీద ఫోకస్ పెట్టి.. ఇటీవల జరిగిన డబ్ల్యూ పిఎల్ 2026 సీజన్ లో బెంగుళూరు జట్టుకు నాయకత్వం వహించడమే కాకుండా కప్పు కుడా సాధించి పెట్టింది. ఇక పలాష్ ముచ్చల్ కూడా సంగీత రంగంలో తనదైన ముద్ర వేయాలని మళ్ళీ ప్రయత్నాలు మొదలు పెట్టినట్టు సమాచారం. వీరి వివాహ రద్దు ప్రకటన జరిగి నెలలు గడుస్తున్నా.. ఇంకా వీరిపై మీడియాలో చర్చలు మాత్రం ఇప్పుడే ఆగేలా కనిపించడం లేదని డైసీ షా వ్యాఖ్యలతో తెలుస్తోంది

సినిమా న్యూస్

epaper.krtvnews.com

# ప్రధాని ని కలిసిన విజయ్, రష్మిక

## రిసెప్షన్‌కు ఆహ్వానం అందజేత



టాలీవుడ్ క్రేజీ జంట విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న వివాహ బంధంతో ఒక్కటైన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఈ కొత్త జంట న్యూఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం హైదరాబాద్‌లో మార్చి 4న బంజారాహిల్స్‌లోని తాజ్ కృష్ణలో జరగనున్న తమ రిసెప్షన్‌కు రావాల్సిందిగా సాదరంగా ఆహ్వానించారు. అయితే తన బిజీ షెడ్యూల్ కారణంగా రిసెప్షన్ వేడుకకు ప్రధాని హాజరు కాలేకపోతున్నట్లు తెలిపినట్లు సమాచారం. వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని విజయ్, రష్మిక దంపతులకు ప్రధాని శుభాకాంక్షలు తెలిపారు. ఈ గ్రాండ్ రిసెప్షన్ వేడుకకు టాలీవుడ్‌తో పాటు బాలీవుడ్ ప్రముఖులు, రాజకీయ నేతలు పెద్ద ఎత్తున హాజరయ్యే అవకాశం ఉంది.

కాగా, విజయ్ కోసం తెలుగు సంప్రదాయం ప్రకారం, రష్మిక మూలాలున్న కూర్గి పద్ధతిలో ఈ వివాహ వేడుకలు జరిగాయి. సోషల్ మీడియాలో తమ పెళ్లి ఫోటోలను షేర్ చేస్తూ.. 'నా బెస్ట్ ఫ్రెండ్‌ను నా భార్యగా చేసుకున్నా' అంటూ విజయ్ భావోద్వేగంగా పోస్ట్ చేయగా, అభిమానులు 'విరోష్' జోడీకి శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

# సూపర్ హిట్ కాంబోలో సాయి పల్లవి

సూపర్ హిట్ కాంబో విజయ్ సేతుపతి, మణిరత్నం మరోసారి జతకట్టబోతున్నారు. లైకా ప్రొడక్షన్స్ సమర్పణలో మద్రాసు టాకీస్ బ్యానర్‌పై రూపొందిన 'చెక్క చివంద వానమ్' అనే చిత్రంతో ఇప్పటికే ఈ కాంబో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ మూవీ తెలుగులో 'నవాబ్' పేరుతో విడుదలైంది. అయితే ఇప్పుడు విజయ్ సేతుపతి, మణిరత్నం కాంబోలో రాబోతున్న ఈకొత్త సినిమా మునుపటి ప్రాజెక్ట్ కంటే పూర్తిగా భిన్నంగా ఉంటుందని ఇప్పటికే సేతుపతి పంచుకున్నారు. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన స్క్రిప్ట్ వర్క్ కూడా కంప్లీట్ అయినట్లు తమిళ వర్గాల్లో టాక్ నడుస్తుంది. దీంతో ఈ చిత్రం ఎప్పుడు పట్టాలెక్కనుందని ఆడియన్స్ చూస్తుండగా.. తాజాగా ఈ ప్రాజెక్టుకు సంబంధించి మరో ఇంట్రెస్టింగ్ బజ్ నెట్టింట దర్శనమిచ్చింది. ఇందులో ఫిమేల్ లీడ్ కోసం నేచురల్ బ్యూటీ సాయిపల్లవిని సంప్రదించారని సమాచారం. కథ నచ్చడంతో సాయి పల్లవి కూడా ఈ ప్రాజెక్ట్ ఓకే చేసిందని తెలుస్తుండగా.. దీనిపై అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రావాల్సి ఉంది.





# హోంబలే ఫిల్మ్స్

## సంచలన నిర్ణయం



భారతీయ సినిమా ఖ్యాతిని ఖండాంతరాలు దాటించిన నిర్మాణ సంస్థ హోంబలే ఫిల్మ్స్. ప్రశాంత్ నీల్, రిషబ్ శెట్టి వంటి దర్శకులతో కలిసి భారీ విజయాలను అందుకున్న ఈ సంస్థ, ఇప్పుడు అంతర్జాతీయ మార్కెట్‌ను శాసించేందుకు సిద్ధమైంది. తాజాగా హోంబలే ఫిల్మ్స్ స్వయంగా ఓవర్సీస్ డిస్ట్రిబ్యూషన్ రంగంలోకి అడుగుపెడుతున్నట్లు అధికారికంగా ప్రకటించింది. భారతీయ కథలను ప్రపంచంలోని ప్రతి మూలకు చేరవేయాలనే లక్ష్యంతో ఈ కీలక అడుగు వేసినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు.

'సినిమా అనేది సరిహద్దులు లేని ఒక అనుభూతి. భారత్ నుంచి ప్రపంచానికి మన కథలను మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో హోంబలే ఫిల్మ్స్ ఓవర్సీస్ డిస్ట్రిబ్యూషన్ విభాగాన్ని ప్రారంభిస్తోంది' అని సోషల్ మీడియా వేదికగా వారు పేర్కొన్నారు. దీనివల్ల భారతీయ సినిమాలు ముఖ్యంగా దక్షిణాది చిత్రాలు విదేశాల్లో మరింత భారీ స్థాయిలో, పక్కా ప్రణాళికతో విడుదలయ్యే అవకాశం ఉంది. కాగా ప్రస్తుతం హోంబలే ఫిల్మ్స్ చేతిలో 'కాంతార', 'సలార్ 2', ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ కాంబోలో రాబోతున్న 'డ్రాగన్' వంటి ప్రతిష్టాత్మక చిత్రాలు ఉన్నాయి. ఇప్పుడు డిస్ట్రిబ్యూషన్ రంగంలోకి కూడా రావడంతో, ఈ సినిమాల వసూళ్లు ఓవర్సీస్ మార్కెట్‌లో మునుపెన్నడూ లేని విధంగా ఉండబోతున్నాయని ట్రేడ్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. కేవలం తమ సినిమాలే కాకుండా, ఇతర భాషల చిత్రాలను కూడా గ్లోబల్ ఆడియన్స్‌కు పరిచయం చేసే అవకాశం ఉంది. ఈ నిర్ణయంతో హోంబలే ఫిల్మ్స్ కేవలం ప్రొడక్షన్ హౌస్‌గానే కాకుండా, ఒక గ్లోబల్ మీడియా పవర్‌హౌస్‌గా అవతరించబోతోంది.

# రితికా నాయక్‌కు బంపర్ ఆఫర్

టాలీవుడ్ టాలెంటెడ్ హీరో సందీప్ కిషన్, తన తదుపరి చిత్రం కోసం ఒక సాలిడ్ బ్యాక్‌డ్రాప్‌ను ఎంచుకున్నారు. 'రౌడీ ఫెలో', 'ఛలో మోహన రంగ', రీసెంట్‌గా 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' వంటి విభిన్న చిత్రాలను తెరకెక్కించిన దర్శకుడు కృష్ణ చైతన్య దర్శకత్వంలో 'పవర్ పేట' సినిమా పట్టాలెక్కబోతోంది. ఈ చిత్రం ఒక పీరియడ్ డ్రామాగా, రాజకీయ, గ్యాంగ్‌స్టర్ ఎలిమెంట్స్ నేపథ్యంలో సాగనుందని సమాచారం. గతంలో ఈ కథపై చాలా చర్చలు జరిగాయి కానీ, చివరకు సందీప్ కిషన్ ఈ ప్రాజెక్ట్‌ను ఓకే చేశారు. అయితే ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌లో సందీప్ కిషన్ సరసన హీరోయిన్‌గా..

'అశోకవనంలో అర్జున కళ్యాణం' ఫేమ్ రితికా నాయక్ ఫిక్స్ అయ్యారు. ఈ సినిమాలో కథానాయిక పాత్రకు చాలా ప్రాధాన్యత ఉంటుందట.. అందుకని రితికా నాయక్ అయితేనే సరైన న్యాయం చేస్తుందని చిత్ర యూనిట్ భావించింది. విజువల్స్ పరంగా, టెక్నికల్ పరంగా ఈ సినిమా చాలా గ్రాండ్‌గా ఉండబోతోందని తెలుస్తోంది. కృష్ణ చైతన్య మార్క్ డైలాగ్స్, సందీప్ కిషన్ ఇంటెన్స్ పెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతుండగా. త్వరలోనే ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కానుంది. ఇక ఈ కాంబినేషన్ పై ఇండస్ట్రీలో మంచి అంచనాలు నెలకొన్నాయి.

Printed, Published and owned by ---------------------, Printed at ---------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com